# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,103 | పేజీలు -12 | సోమవారం - 09 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## భారత్-మలేషియా బంధానికి తమిళమే వారధి

భారత్, మలేషియాలను తమిళ భాష కలుపుతోందన్న ప్రధాని మోదీ




ఇరు దేశాల మధ్య ఆడియో విజువల్ ఒప్పందంపై హర్షం

మలేషియాలో 12,000 మందితో ప్రధాని మోదీ భారీ సభ

మలయా యూనివర్సిటీలో 'తిరువళ్లువర్ సెంటర్' ఏర్పాటుకు నిర్ణయం

# జిల్లాలను రద్దు చేయం..
# కొత్తవి ఏర్పాటు చేయం

## జిల్లాల పునర్విభజన చేయాల్సి వస్తే అసెంబ్లీలో చర్చిస్తాం

- బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి...
- ఇక నుంచి అలాగే పిలుస్తా.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేసే వరకూ కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావే
- సింగరేణిపై బీఆర్ఎస్ విష ప్రచారం.. మెడికల్ బోర్డు రద్దు ఆలోచన లేదు




వరంగల్: 'పాత జిల్లాల మార్పు..కొత్త జిల్లాల ఏర్పాటుపై కొందరు విష ప్రచారం చేస్తున్నారు. జిల్లాలను తీసివేయం.. కొత్త జిల్లాలను ఏర్పాటు చేయం.. ఒకవేళ జిల్లాల పునర్విభజన చేయాల్సి వస్తే అసెంబ్లీలో చర్చకు పెడతాం. ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అబద్ధాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న వారిని నమ్మొద్దని, భూపాలపల్లి జిల్లా ఎటూపోదని.. జిల్లాల మార్పులపై ఎవరూ అపోహ పడొద్దని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలనప్రగతిబాట కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మిగతా..2లో




## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు: కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరన్న కేటీఆర్
- బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు

## భార్యాభర్తల మాటలు
# కూడా విన్నారు

### కేసీఆర్‌పై రేవంత్ ఫైర్



ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసిందన్న సీఎం రేవంత్

బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలూ ఒక్కటేనని ఆరోపణ

వేల కోట్లు సంపాదించిన కేసీఆర్ పేదలకు ఇళ్లు కట్టలేదన్న విమర్శ

కాళేశ్వరం కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించాలన్న డిమాండ్

జిల్లాల రద్దుపై వస్తున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ

వరంగల్: గత బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజలను బ్లాక్‌మెయిల్ చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అంటే 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి' అని అభివర్ణించిన మిగతా..2లో

## రోదసిలోనూ గూఢచర్యం...
## భారత్ కు ఇప్పుడు ఈ సత్తా కూడా ఉంది!




అంతరిక్షంలో నిఘా సామర్థ్యం సాధించిన భారత్

అహ్మదాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ ఆజిస్టా అరుదైన ఘనత

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఫొటో తీసిన స్వదేశీ ఉపగ్రహం

## ఎప్ స్టీన్ ఫైల్స్ పై దలైలామా వివరణ !

ఇటీవల విడుదలైన ఫైల్స్ లో 169 చోట్ల దలైలామా ప్రస్తావన




జెఫ్రీ ఎప్ స్టీన్ ను తాను ఎన్నడూ కలవలేదన్న దలైలామా

ఎక్స్ వేదికగా ప్రెస్ నోట్ విడుదల చేసిన బౌద్ధ మతగురువు

# ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

కేటీఆర్ డిమాండ్

ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ రెడ్డి పన్నిన కుట్రేనని కేటీఆర్ ఆరోపణ

'ఓటుకు నోటు' కేసు సాక్ష్యాలను నాశనం చేసేందుకే ఈ ఘటన అన్నారు

ప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్

వేలాది క్రిమినల్ కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయని ఆందోళన



హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో (ఎఫ్ఎస్ఎల్) శనివారం జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా..2లో

# "నామ్ నరేందర్... కామ్ సరెండర్"...

ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు



అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య

అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ

సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన

ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'గ్రేట్ డీల్' కాదని, భారతదేశానికి ఇదొక 'బ్లాక్ డీల్' అని మిగతా..2లో




## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల

అయోధ్య లడ్డూలకు ప్రత్యేక నెయ్యి వాడటమే కల్తీకి నిదర్శనం

మఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలి

అమరావతి: తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మిగతా..2లో




## ఢిల్లీలో నిలిపి ఉంచిన కారులో మూడు మృతదేహాలు!

- ఢిల్లీ పీరాగఢి ఫ్లైఓవర్‌పై కారులో మూడు మృతదేహాలు
- మృతుల్లో ఒక మహిళ, ఇద్దరు పురుషులుగా గుర్తింపు
- విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక అంచనా
- మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవన్న అధికారులు
- ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం

# స్వర్ణాంధ్ర 2047 విజన్, 10 సూత్రాల అమలుపై ప్రధానంగా సమీక్ష

## నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం

- ఆదాయార్జన శాఖలు, కేంద్ర పథకాల పురోగతిపై చర్చ
- వర్చువల్ విధానంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు
- 2026-27 ఆర్థిక సంవత్సర లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం




అమరావతి: రాష్ట్ర పాలన, అభివృద్ధి లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఈ సుదీర్ఘ సమీక్ష జరగనుంది. ఈ సమావేశానికి మంత్రులు, ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు హాజరుకానుండగా, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ విధానంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రధానంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు, పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రూపొందించిన మిగతా..2లో

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

### దేవరపల్లి గిరిజన ఆశ్రమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్

92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి

ఘటనపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో గల ఓ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక మిగతా..2లో

# ఢిల్లీలో నిలిపి ఉంచిన కారులో మూడు మృతదేహాలు!

ఢిల్లీ: రాజధాని ఢిల్లీలో పీరాగఢి ఫ్లైఓవర్‌పై పార్క్ చేసి ఉన్న కారులో ఒక మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు మృతిచెంది కనిపించారు. ఆదివారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రాథమికంగా వీరు విషం సేవించి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతులను రన్‌హోలా ప్రాంతానికి చెందిన రణధీర్ సింగ్ (62), శివ్ నరేశ్ (42), జహంగీర్‌పురికి చెందిన లక్ష్మి సింగ్ (40)గా గుర్తించారు. వీరు ప్రయాణిస్తున్న కారు రణధీర్ సింగ్‌కు చెందినదిగా తేలింది. అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫ్లైఓవర్‌పై నిలిపి ఉన్న కారును గమనించారు. లోపల ముగ్గురూ మరణించినట్లు నిర్ధారించారు. మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేదా ప్రతిఘటనకు సంబంధించిన ఆనవాళ్లు లేకపోవడంతో ఇది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దోపిడీ లేదా దొంగతనం జరిగినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణానికి కచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

# రోదసిలోనూ గూఢచర్యం... భారత్ కు ఇప్పుడు ఈ సత్తా కూడా ఉంది!

ఢిల్లీ: అంతరిక్ష రంగంలో భారత ప్రైవేట్ సత్తా మరోసారి ప్రపంచానికి తెలిసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఉపగ్రహంతో అంతరిక్షంలోని ఇతర వస్తువులను అత్యంత స్పష్టంగా ఫొటోలు తీసి అహ్మదాబాద్‌కు చెందిన ఆజిస్టా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అరుదైన ఘనత సాధించింది. ఈ విజయంతో భారత్‌కు 'ఇన్-ఆర్బిట్ స్నూపింగ్' (కక్ష్యలోనే గూఢచర్యం) చేసే సామర్థ్యం లభించినట్లయింది. అంటే, ఇకపై అంతరిక్షంలో శత్రు దేశాల ఉపగ్రహాలపై నిఘా పెట్టడం సాధ్యమవుతుంది. ఆజిస్టా సంస్థకు చెందిన 80 కిలోల బరువున్న ‘ాఖీ=' (ఏబీఏ ఫస్ట్ రన్నర్) ఉపగ్రహం ఈ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఫిబ్రవరి 3న భూమికి సుమారు 300 కిలోమీటర్లు, 245 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ను ఈ ఉపగ్రహం రెండుసార్లు ఫొటోలు తీసింది. మొత్తం 15 ఫ్రేమ్‌లను సేకరించగా, ఇమేజ్ రిజల్యూషన్ దాదాపు 2.2 మీటర్లుగా నమోదైంది. ఈ రెండు ప్రయత్నాల్లోనూ 100 శాతం విజయం సాధించడం, ఆజిస్టా అభివృద్ధి చేసిన స్వదేశీ ట్రాకింగ్ అల్గారిథమ్‌లు, ఎలక్ట్రో-ఆప్టికల్ ఇమేజింగ్ వ్యవస్థల కచ్చితత్వాన్ని నిరూపించింది. ప్రస్తుతం భూ కక్ష్యలో ఉపగ్రహాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. జామింగ్, సిగ్నల్స్‌కు అంతరాయం కలిగించడం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇలాంటి తరుణంలో స్పేస్ సిచువేషనల్ అవేర్‌నెస్ (ూూూ) సామర్థ్యం దేశ భద్రతకు అత్యంత కీలకం. భారత్ ప్రస్తుతం కమ్యూనికేషన్, నావిగేషన్, వ్యూహాత్మక అవసరాల కోసం రూ.50,000 కోట్లకు పైగా విలువైన 50కి పైగా ఉపగ్రహాలను నిర్వహిస్తోంది. ఈ తాజా సామర్థ్యంతో మన అంతరిక్ష ఆస్తులను కాపాడుకోవడం సులభతరం అవుతుంది. ‘ాఖీ=' ఉపగ్రహాన్ని 2023 జూన్ 13న స్పేస్ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ప్రయోగించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ శాటిలైట్ ఇప్పటికే 2.5 సంవత్సరాల జీవితకాలాన్ని పూర్తి చేసుకుని, మరో 2.5 ఏళ్లు పనిచేయనుంది. ఈ విజయంపై ఆజిస్టా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “మా స్వదేశీ వ్యవస్థలతో నాన్-ఎర్త్ ఇమేజింగ్‌ను ప్రదర్శించాం. ఇది కక్ష్యలోని వస్తువులను కచ్చితంగా ట్రాక్ చేసే సామర్థ్యాన్నిస్తుంది“ అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రిగేడియర్ అదర్శ్ భారద్వాజ్ మాట్లాడుతూ, “ఈ ప్రదర్శనతో అంతరిక్షంలో కార్యకలాపాలను పర్యవేక్షించే శక్తి భారత్‌కు లభించింది. జాతీయ ఆసక్తులను కాపాడటంలో ఇది కీలక ముందడుగు“ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో 25 సెంటీమీటర్ల రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల పేలోడ్‌లను అభివృద్ధి చేస్తామని, బాలిస్టిక్ క్షిపణులను ట్రాక్ చేయడం వంటి రక్షణ అవసరాలకూ ఇది ఉపయోగపడుతుందని ఆజిస్టా ప్రకటించింది. ఇస్రో ప్రయోగాలకు అదనంగా, ప్రైవేట్ రంగం సాధించిన ఈ విజయం భారత అంతరిక్ష రక్షణ సామర్థ్యాలను మరింత పటిష్ఠం చేసింది.

# ఎప్ స్టీన్ ఫైల్స్ పై దలైలామా వివరణ !

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్ స్టీన్ ఫైల్స్ లో బౌద్ధ మతగురువు దలైలామా పేరు పలుమార్లు ప్రస్తావనకు రావడం తెలిసిందే. అమెరికా న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసిన ఫైల్స్ లో ఏకంగా 169 చోట్ల దలైలామా పేరు కనిపించింది. ఈ విషయంపై నెలకొన్న అనుమానాలకు దలైలామా తాజాగా వివరణ ఇచ్చారు. ఎక్స్ వేదికగా మీడియా ప్రకటన విడుదల చేశారు. మహిళలు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడ్డ నిందితుడు జెఫ్రీ ఎప్ స్టీన్ ను తాను ఎన్నడూ కలవలేదని స్పష్టం చేశారు. ఎప్ స్టీన్ ఫైల్స్ లో తన పేరు ప్రస్తావన, తనపై వస్తున్న ఆరోపణలు అన్నీ నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఎప్ స్టీన్ తో కానీ ఆయన ప్రతినిధులతో కానీ తాను ఎన్నడూ ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలు, సోషల్ మీడియా పోస్టుల్లో జెఫ్రీ ఎఫ్ స్టీన్ తో దలైలామా సమావేశమైనట్లు చూపించడంపై దలైలామా ఆఫీసు అభ్యంతరం వ్యక్తం చేసింది. దలైలామాపై అసత్య ప్రచారం జరుగుతోందని ఆరోపించింది.

# చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు: కేటీఆర్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత దిక్కుమాలిన, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలో ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. “ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు” అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలనే ఆలోచన తప్ప ప్రజల గురించి ఆలోచించే సమయం లేదని ఆరోపించారు. తాండూరు సర్పంచ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# భారత్-మలేషియా బంధానికి తమిళమే వారధి

ఢిల్లీ: భారత్, మలేషియా మధ్య సాంస్కృతిక సంబంధాలకు తమిళ భాష బలంగా పెనవేసుకుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య తాజాగా కుదిరిన ఆడియో విజువల్ ఒప్పందం ద్వారా తమిళ చిత్రాలు, సంగీతం మన హృదయాలను మరింత దగ్గర చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కౌలాలంపూర్‌లో మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కలిసి ఆదివారం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మలేషియా విద్య, మీడియా, సాంస్కృతిక జీవనంలో తమిళ భాషకు బలమైన, సజీవమైన ఉనికి ఉందని మోదీ ప్రశంసించారు. అంతకుముందు శనివారం జరిగిన 'సెలామత్ దతాంగ్ మోదీజీ' కార్యక్రమంలో 12,000 మందికి పైగా ప్రవాస భారతీయులు, స్నేహితులు పాల్గొన్నారు. ఈ సభకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా హాజరయ్యారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రవాస భారతీయ సమాజం మలేషియాలో ఉందని, ఇరు దేశాల ప్రజల హృదయాలను కలిపే అనుబంధాలు చాలా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు లెజెండరీ నటుడు ఎంజీఆర్ పాటలంటే ఎంతో ఇష్టమని మోదీ గుర్తుచేశారు. బటు కేవ్స్‌లో జరిగిన తైపూసం వేడుకలు, మలేషియాలో గర్బా నృత్యం ప్రాచుర్యం పొందడం మన సాంస్కృతిక బంధానికి నిదర్శనమని అన్నారు. తమిళ ప్రపంచానికి భారత్ ఇచ్చిన గొప్ప బహుమతి అని, తమిళ సాహిత్యం శాశ్వతమైనదని కొనియాడారు. భారత ఉపరాష్ట్రపతి, విదేశాంగ, ఆర్థిక మంత్రులు తమిళనాడుకు చెందినవారేనని ఆయన సభలో ప్రస్తావించారు. ఈ చారిత్రక స్ఫూర్తితో, ఇప్పటికే ఉన్న తిరువళ్లువర్ చైర్‌కు అదనంగా మలయా యూనివర్సిటీలో 'తిరువళ్లువర్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

# లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

అమరావతి: తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని, ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, కోట్లాది మంది విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మార్చేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో, సీబీఐ సమగ్ర దర్యాప్తు చేసిందని, ఆ నివేదికే వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని మంత్రి గుర్తుచేశారు. “60 లక్షల లీటర్ల నెయ్యిలో ఒక్క చుక్క కూడా అసలైన నెయ్యి లేదని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఎదురుదాడి చేయడం దుర్మార్గం. వారికి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదు” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “అయోధ్యకు పంపిన లడ్డూలకు 'ప్రత్యేక నెయ్యి' వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడే నెయ్యి నాణ్యమైనది కాదని వారికి ముందే తెలుసనడానికి నిదర్శనం” అని మనోహర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి అయోధ్యకు లడ్డూలు పంపామని చెప్పడం ద్వారా, తిరుమల లడ్డూల తయారీలో ప్రజలను ఎలా మోసం చేశారో వారే అంగీకరించినట్లయిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దాడులుగా మలచాలని చూస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన ఎప్పుడూ ధర్మాన్ని కాపాడటమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని ఆయన స్పష్టం చేశారు. తప్పు జరిగిందని అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి మనోహర్ అభిప్రాయపడ్డారు.

# జిల్లాలను రద్దు చేయం.. కొత్తవి ఏర్పాటు చేయం

మొదటి పేజి తరువాయి

హెలికాప్టర్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖతో ముందుగా రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చేరుకున్న సీఎం.. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ రూ.63 కోట్లతో ఆలయ పునరుద్ధరణ, గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులను సురేఖ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం చెల్పూరులో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలనప్రగతి బాట'బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. జిల్లాల పునర్విభజనపై అందరి అభిప్రాయాలు తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దీనిపైన ఆలోచిస్తామని, కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారం చేస్తున్న వారిని గమనించాలని పునరుద్ఘాటించారు.

ఆ ముగ్గురి అరెస్ట్‌కు కిషన్‌రెడ్డే అడ్డు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్‌ను అరెస్టు చేయకుండా అడ్డుపడుతున్నాడని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్ట్ చేసే వరకు కిషన్‌రెడ్డిని కల్వకుంట్ల కిషన్‌రావనే పిలుస్తానని స్పష్టం చేశారు. రూ.వేల కోట్ల ఆస్తులను పేదలకు దానం చేసిన సోనియా, రాహుల్‌గాంధీని సీబీఐ, ఈడీ కేసుల పేరుతో వేధించి అవమానించలేదా? గాంధీ కుటుంబంపైన ఈడీ, సీబీఐని ఉపయోగిస్తున్నప్పుడు కాళేశ్వరంపైన సీబీఐ విచారణకు పంపిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు'అని ప్రశ్నించారు. ఫెవికాల్ బంధంతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును కిషన్‌రెడ్డి కంచె వేసి కాపాడుతున్నాడన్నారు. కేసీఆర్‌కు కేటీఆర్ సొంత కొడుకైతే.. కిషన్‌రెడ్డి దత్త పుత్రుడని చెప్పారు.

ప్రిల్ తర్వాత రెండో విడత 'ఇందిరమ్మ'

ఏప్రిల్ తర్వాత రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. వచ్చే బడ్జెట్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం'అని స్పష్టం చేశారు. 'కేసీఆర్, మోదీని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ చెబుతున్నాయి. గల్లీలో మోరీలు కేసీఆర్ వచ్చి తీస్తాడా? కేసీఆర్, మోదీ బొమ్మలు చూపించి ఓట్లు అడగడానికే పనికి వస్తారు.. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే సంసారం ఆగం అవుతుంది'అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో బోర్లబొక్కల పడుకున్న కేసీఆర్ నిధులు ఇవ్వడని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.17,442 కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతాన్ని రూ. 3, 4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు.

సింగరేణిపై అపోహలు వద్దు..

సింగరేణి వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డు రద్దు చేస్తారని విష ప్రచారం చేసే వారిని మోకాళ్లపై కూర్చొబెట్టాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రేవంత్ పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. 'బీఆర్ఎస్‌ను ఇక నుంచి బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి అని పిలుస్త. ఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి రూ. వందల కోట్లు దోచుకున్నారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1,500 కోట్లు ఎవడబ్బ సొమ్ము'అని రేవంత్ ప్రశ్నించారు.

అక్కలు దసరా రోజు పాలపిట్టల్లా ఉన్నారు..

'మా అక్కలు దసరా పండుగ రోజు పాలపిట్టల్లా కనిపిస్తున్నారు. బతుకమ్మ చీరలను బాయికాడ పిట్టలను బెదిరించడానికి కట్టారు.. ఇందిరమ్మ చీరను సారె రూపంలో మీ తమ్ముడు పెట్టాడు.. ప్రతి ఏడాది ఇందిరమ్మ చీరను తప్పకుండా ఇస్తాం'అని రేవంత్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు ఎంపీ కడియం కావ్య, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సిరిసిల్ల రాజయ్య, ఐత ప్రకాశ్‌రెడ్డి, జనక్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్, 10 సూత్రాల అమలుపై ప్రధానంగా సమీక్ష

మొదటి పేజి తరువాయి

పది సూత్రాల అమలు పురోగతిపై చర్చించనున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) వృద్ధి రేటును పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ఆదాయాన్ని ఆర్జించే శాఖల పనితీరు, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరగనుంది. రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని సీఎం విశ్లేషించనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా అవేర్, డేటా లేక్ వంటి వ్యవస్థల వినియోగం, పాలనలో కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్, ఇతర ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడంపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ర్యాంకును మెరుగుపరచడం, శాంతిభద్రతల పరిస్థితిపై కూడా సమీక్షించనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖలు సాధించాల్సిన లక్ష్యాలు, చేపట్టాల్సిన కార్యాచరణపై మంత్రులు, కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్ర పన్నారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రాయోజిత ఘటనే అని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ఓటుకు నోటు' కేసు తుది తీర్పు దశకు చేరుకున్న సమయంలో, సాక్ష్యాలను శాశ్వతంగా నాశనం చేయాలనే దురుద్దేశంతోనే ఈ ప్రమాదాన్ని సృష్టించారని అన్నారు. అత్యంత భద్రత ఉండే ల్యాబ్‌లో, అదీ శీతాకాలంలో మంటలు చెలరేగడం, 24 గంటలూ సిబ్బంది ఉండాల్సిన చోట ఎవరూ లేకపోవడం వంటివి అనేక అనుమానాలకు తావిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. “ప్రారంభంలో స్వల్ప నష్టమే జరిగిందని అధికారులు చెప్పారు. కానీ ఆ తర్వాత 2015 నుంచి పదేళ్ల విలువైన సాక్ష్యాధారాలు పూర్తిగా కాలిపోయాయని ఎఫ్ఐఆర్‌లో పేర్కొనడం కుట్ర అనే అనుమానాన్ని బలపరుస్తోంది“ అని కేటీఆర్ వివరించారు. కేవలం ఒక అంతస్తుకు పరిమితమైన మంటలను ఆర్పేందుకు మూడున్నర గంటలకు పైగా సమయం ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనలో దాదాపు 50 కంప్యూటర్లు, సర్వర్లు, డిజిటల్ రికార్డులు కాలిపోయాయని ఆరోపించారు. ఈ ప్రమాదంలో వేలాది తీవ్రమైన క్రిమినల్ కేసులకు సంబంధించిన ఆధారాలు కూడా ధ్వంసమయ్యాయని, ఇది ప్రజా భద్రతకు పెను ముప్పు అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దల అండతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని, వారు సీఎంకు ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తున్నారని విమర్శించారు. ఘటనపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని, అఖిలపక్ష బృందాన్ని ఎఫ్ఎస్ఎల్ ప్రాంగణాన్ని సందర్శించేందుకు అనుమతించాలని కోరారు.

# “నామ్ నరేందర్... కామ్ సరెండర్“...

మొదటి పేజి తరువాయి

భారతదేశానికి ఇదొక 'బ్లాక్ డీల్' అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు 'నామ్ నరేందర్.. కామ్ సరెండర్' (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు. “మన దేశ ఎగుమతులపై అమెరికా 18 శాతం సుంకాలు తగ్గిస్తే, వారి దిగుమతులపై మోదీ గారు సుంకాలు సున్నా చేయడం ఏంటి? మొన్నటిదాకా మన ఉత్పత్తులపై అమెరికా వేసిన పన్నులు 5 శాతం లోపే. ఇప్పుడు దాన్ని 50 శాతానికి పెంచి, అందులో 18 శాతం కుదిస్తే మనకు ప్రయోజనం ఎలా కలుగుతుంది? దీనివల్ల భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు 100 శాతం లాభం చేకూరుతుంది“ అని షర్మిల విమర్శించారు. ఇది భారత రైతుల మెడకు ఉరిపెట్టి, అమెరికా వ్యవసాయానికి మోదీ ఇచ్చిన గ్రేట్ డీల్ అని ఆమె మండిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ కోసం ప్రధాని మోదీ “మేక్ ఇన్ ఇండియా“ నినాదానికి తిలోదకాలు ఇచ్చారని షర్మిల ఆరోపించారు. “రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మళ్లీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా బెదిరిస్తుంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా? ఆ భయంతోనే మోదీ సాగిలపడ్డారు,“ అని ఆమె వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల మధ్య సమతూకంగా ఉండాలి కానీ, ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసేవాటిని ఒప్పందాలు అనరని అన్నారు. 75 ఏళ్ల భారత వాణిజ్య ఒప్పందాల చరిత్రను మోదీ తుంగలో తొక్కారని, 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా అమెరికా ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమయ్యాయని విమర్శించారు. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సంపదను అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్రలో ఈ ఒప్పందం భాగమని ఆరోపించారు. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ వెంటనే ఈ 'సరెండర్ అగ్రిమెంట్' పూర్తి వివరాలను బయటపెట్టాలని, కేవలం రెండు మూడు వస్తువుల గురించి కాకుండా అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే పన్నుల వివరాలను జాతికి తెలియజేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# భార్యాభర్తల మాటలు కూడా విన్నారు

వరంగల్: గత బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజలను బ్లాక్‌మెయిల్ చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అంటే 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి' అని అభివర్ణించిన ఆయన, ఫోన్ ట్యాపింగ్‌తో వందల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1,500 కోట్లు అక్రమ మార్గాల్లో సంపాదించినవేనని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ములుగు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పదేళ్ల పాలనలో అధికారాన్ని దుర్వినియోగం చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ సంపదను కూడబెట్టారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసి, వారి ఆస్తులను బలవంతంగా బదిలీ చేయించుకున్నారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, సినీ తారలనే కాకుండా చివరికి భార్యాభర్తల మధ్య సంభాషణలను కూడా విన్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ రేస్ కుంభకోణాలపై సీబీఐ విచారణకు ఆదేశించకపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 'కిషన్ రావు'గా మారి కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా మారారని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై సీబీఐ, ఈడీ కేసులు పెట్టిన కేంద్రం, కాళేశ్వరం స్కామ్‌పై విచారణకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకే నాణేనికి రెండు ముఖాలని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని అన్నారు. కేసీఆర్ కుటుంబం టీవీ ఛానెళ్లు, వార్తాపత్రికలతో వేల కోట్ల వ్యాపారాలు సంపాదించింది కానీ, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టివ్వ లేదని రేవంత్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మి స్తోందని, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనేది అవాస్తవమని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చించకుండా, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఏ జిల్లాను రద్దు చేసేది లేదని హామీ ఇచ్చారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం దేవరపల్లిలోని ఆశ్రమ బాలుర వసతి గృహంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో) అధికారులతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# యూఎస్ నుంచి 500 బి.డాలర్ల దిగుమతులు.. పెద్ద విషయం కాదు: గోయల్

ఇంటర్నెట్ డెస్క్: అమెరికాతో కుదుర్చుకున్న మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఆ దేశం నుంచి వచ్చే ఐదేళ్లలో భారత్ 500 బిలియన్ డాలర్ల (రూ.45 లక్షల కోట్లకుపైగా) విలువైన వస్తువులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ విషయంలో భారత్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. వృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వ్యవస్థ దాదాపు రెండు ట్రిలియన్ డాలర్ల డిమాండ్‌ను సృష్టిస్తుందనే విషయాన్ని లెక్కలోకి తీసుకుంటే.. ఇది చాలా తక్కువేనని చెప్పారు. “భారత్ ప్రస్తుతం ఆయా దేశాల నుంచి ఏటా దిగుమతి చేసుకుంటున్న 300 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను.. అమెరికా నుంచి కొనుగోలు చేయొచ్చు. అదేవిధంగా మన దేశ మొత్తం దిగుమతుల డిమాండ్ రాబోయే ఐదేళ్లలో రెండు ట్రిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని అమెరికన్ అధికారులకూ తెలిపాం. మార్కెట్ విషయంలో పోటీతత్వాన్ని కలిగి ఉండాలని సూచించాం” అని పీయూష్ గోయల్ 'పీటీఐ' వార్తాసంస్థ ఇంటర్వ్యూలో తెలిపారు. అగ్రరాజ్యం నుంచి మన దేశం ఇప్పటికే ఏటా 45-50 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందన్నారు. “ప్రముఖ టెక్ సంస్థలు భారత్‌లో భారీ పెట్టుబడులను ప్రకటించాయి. దేశంలో 10 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. వాటి కోసం పరికరాలు అవసరమవుతాయి. ఈ డిమాండ్‌ను అమెరికా తీర్చొచ్చు. విమాన పరిశ్రమకు సంబంధించిన అవసరాలు ఉన్నాయి. విమానాల విషయంలో ఒక్క బోయింగ్‌కే మన దేశం నుంచి 50 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయి. డేటా సెంటర్లు, ఏఐ మిషన్, తయారీ రంగం, ఖనిజాల ప్రాసెసింగ్ వంటి కార్యకలాపాలకు అధిక నాణ్యత కలిగిన యంత్రాలు, ఐసీటీ ఉత్పత్తులు, ఎన్విడియా చిప్‌లు, క్వాంటం కంప్యూటింగ్ కోసం ఏఐ యంత్రాలు, ఉక్కు పరిశ్రమల కోసం కోకింగ్ బొగ్గు అవసరం. ఇవన్నీ అమెరికా సమకూర్చగలదు. కాబట్టి.. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనుకుంటున్న భారత్‌కు ఆ దేశం నుంచి ఏటా 100 బిలియన్ డాలర్ల దిగుమతులు చాలా తక్కువ అంచనా” అని గోయల్ అన్నారు.

# సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ తీసుకోం: సీఎం రేవంత్‌రెడ్డి

గణపురం: సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని, మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. రేగొండ మండలం కొడవటంచ చేరుకున్న సీఎం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి, పక్కనే ఉన్న బాలాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రూ.12.15 కోట్లతో చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా నిర్మించిన వసతి గృహ భవనాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. “ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాది కీలకపాత్ర. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశాం. భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మాకు లేదు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయాలంటే ప్రజలతో చర్చించే చేస్తాం. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు.. కొనసాగుతుంది. 2004-14 మధ్య 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చాం. గత పదేళ్లలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పా. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత ఇస్తాం. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క.. సారలమ్మ జాతర నిర్వహించుకొన్నాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యాపారులను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.1500 కోట్లు తీసుకున్నారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి. పాపాల ఊబిలో ఆ పార్టీ కూరుకుపోతుంది. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారు. 'నేను ముఖ్యమంత్రినా కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి' అని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా?” అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గల్వాన్ ఘర్షణల తర్వాతే చైనా అణుపరీక్ష..

ఢిల్లీ: చైనా 2020లో రహస్యంగా అణుపరీక్ష నిర్వహించిందని అమెరికా సంచలన ఆరోపణలు చేసింది. భారత్‌తో గల్వాన్ లోయలో ఘర్షణలు జరిగిన సరిగ్గా వారం రోజుల తర్వాత, జూన్ 22, 2020న ఈ పరీక్ష జరిగిందని తొలిసారిగా బహిరంగంగా వెల్లడించింది. అయితే, ఈ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించగా, అంతర్జాతీయ అణుపరీక్షల పర్యవేక్షణ సంస్థ కూడా అమెరికా వాదనకు విరుద్ధమైన ప్రకటన చేసింది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన నిరాయుధీకరణ సదస్సులో అమెరికా అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ థామస్ డినాన్నో శుక్రవారం ఈ ఆరోపణలు చేశారు. “చైనా అణు విస్ఫోటన పరీక్షలు నిర్వహించినట్లు అమెరికా ప్రభుత్వానికి తెలుసు. ప్రపంచం నుంచి తన కార్యకలాపాలను దాచిపెట్టడానికి 'డీకప్లింగ్' అనే సాంకేతికతను చైనా ఉపయోగించింది. 2020 జూన్ 22న అలాంటి ఒక పరీక్షను జరిపింది“ అని ఆయన తెలిపారు. భూగర్భంలో పెద్ద ఖాళీ ప్రదేశంలో అణుపరీక్ష జరపడం ద్వారా భూకంప తరంగాలను తగ్గించి, పసిగట్టకుండా చేయడాన్నే డీకప్లింగ్ అంటారు. అమెరికా, రష్యా మధ్య కీలకమైన 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందం ఇటీవల ముగిసిన నేపథ్యంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భవిష్యత్తులో అణ్వస్త్ర నియంత్రణ ఒప్పందాల్లో చైనాను కూడా భాగం చేయాలని అమెరికా భావిస్తోంది. ఈ క్రమంలోనే ఒత్తిడి పెంచేందుకు ఈ ఆరోపణలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఆరోపణలపై చైనా తీవ్రంగా స్పందించింది. ఇవన్నీ నిరాధారమైన కథనాలని, ఆయుధ పోటీని పెంచుతున్నది అమెరికానే అని చైనా రాయబారి షెన్ జియాన్ విమర్శించారు. మరోవైపు, అణుపరీక్షలను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ సీటీబీటీవో కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. 2020 జూన్ 22న చైనాలో అణుపరీక్షకు సంబంధించిన ఎలాంటి కార్యకలాపాలను తమ వ్యవస్థలు గుర్తించలేదని స్పష్టం చేసింది.

# అదుపుతప్పి సాగర్ ఎడమ కాలువలోకి దూసుకుపోయిన కారు



భార్య భర్త మృతి

మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ తెలంగాణ )మృత్యువు నుంచి ఒకసారి తప్పించుకున్నారు కానీ రెండోసారి తప్పించుకోలేకపోయా రు. విషాదమైన ఘటన మిర్యాలగూడ తాలూకాలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి కంపసాగర్ గ్రామానికి చెందిన తల్లం పుల్లయ్య, పద్మ దంపతులు శనివారం రాత్రి కారులో స్వగ్రామానికి వెళుతుండగా కారు అదుపుతప్పి ఎడమ కాలువ లో పడి ఇద్దరు మృతి చెందారు.నిడమనూరు మండలం మండలం కంప సాగర్ గ్రామానికి చెందిన దంపతులు గత నెల లో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వెంకటాద్రిపాలెం గ్రామం రోడ్డుపై మంచు కురుస్తున్న సమయంలో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో భార్యాభర్తలకు ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్నటి రోజున అనగా శనివారం రోజున స్వగ్రామానికి సాయంత్రం తిరుగు ప్రయాణమై కారులో బయలుదేరి వెళుతుండగా ముకుందాపురం సాగర్ ఎడమ కాలువ లో అదుపుతప్పి దూసుకుపోయింది. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో దంపతులిద్దరూ దుర్మరణం పాలయ్యారు. డ్రైవర్ బయటపడినట్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలిసింది కంప సాగరం గ్రామం రోదనలతో వెల్లువెత్తుతుంది. మిర్యాలగూడలో కూడా వీరికి సంబంధించిన బంధువులు అప్పుల ఉండటంతో వారి బాధ వర్ణించడానికి కూడా వీలు లేకుండా ఉంది. మృతులు తల్లం పుల్లయ్య పద్మలకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఒక కుమారుడు మిర్యాలగూడలోనే ఉంటూ మరో కుమారుడు అమెరికాలో ఉంటున్నట్లు తెలిసింది ఆర్యవైశ్యుల్లో ఆదర్శ దంపతులైన వీరి మరణం తీరని లోటు. వీరి మరణం ఆర్యవైశ్యుల అందరిని దిగ్భ్రాంతికి గురి చేసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే తాటి

3 15వ వార్డుల్లో విస్తృత ప్రచారం





అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ 3వ,15వ, వార్డు అభ్యర్థుల విజయార్థశీ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 3వ వార్డ్ ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు, 19వ వార్డ్ నార్లపాటి శ్రీనివాసరావు లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని. అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తో సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్టం స్వామి దొర, అంకిత మల్లికార్జున రావు, జూపల్లి రమణ రావు, జూపల్లి పద్మజ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.





# సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బానోత్ విజయ బాయి

కల్లూరు:లోకల్ గైడ్:కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారంలో పాల్గొని. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కల్లూరు మున్సిపాలిటీ ప్రజలను కోరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి మరియు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ సిటీలో ప్లాట్లు, ఇళ్లు ఎవరికీ ఊరికే రాలేదు... మీ చెమట చుక్కలతో, మీ కష్టార్జితంతో కొనుక్కున్నవి.. ఎవరికీ భయపడవద్దు, మీ వెనుక నేను, మన పార్టీ ఉంది" : కందాళ.

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఓటు అడిగే హక్కు ఉంది" : కందాళ...





ఖమ్మం:లోకల్ గైడ్:బెదిరింపులకు కాలం చెల్లింది.. గడప గడపకు అండగా ఉండే నాయకత్వం మనది.. ఏ సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో నేనుంటాను : కందాళ..." ఓటు అనేది మీ ఆయుధం. ఎవరికి వేయాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ మీది. ఆ స్వేచ్ఛను అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు : కందాళ..."మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ బారుగూడెం శ్రీ సిటీ 18వ వార్డులో సీపీఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పొన్నెకంటి బాలమ్మ గారికి ఓటు వేసి గెలిపించాలని కోరిన లిపాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు & ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ గారు,సీపీఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులకు అత్యంత పవిత్ర క్షేత్రం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన

తిరుపతి లడ్డు ప్రసాదంలో వాడే కల్తి నెయ్యి వ్యవహారంలో జరుగుతున్న వ్యవహారంపై ఏక సభ్య కమిషన్ వేయాలని పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి ఆరోపించారు.




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 08 (లోకల్ గైడ్ ప్రతినిధి) హిందువులకు అత్యంత పవిత్ర క్షేత్రం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి లడ్డుల ప్రసాదంలో వాడే కల్తి నెయ్యి వ్యవహారంలో జరుగుతున్న వ్యవహారంపై ఏక సభ్య కమిషన్ వేయాలని పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి ఆరోపించారు ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అంశంపై రాజకీయం చేయడం సబబు కాదని ఆయన అన్నారు తిరుపతి లడ్డు విషయంలో కల్తీ నెయ్యి వాడిన విషయంలో న్యాయ విచారణ జరిపించాలని ఆయన కోరారు హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉండవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం సమర్పిస్తామని ఆయన తెలియజేశారు తిరుపతిలో దేవస్థానం భూమి ఉన్నది కాబట్టి గోశాలలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం!

– "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే"

– ఈనెల 10న పొంగులేటి 'మహాబలం' తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం

– సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...





ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే... బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.

### ఆత్మీయ సమరం.. విజయానికి వారధి...

గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన 'ఆత్మీయ సమ్మేళనాలు' ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్నపూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.

### సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...

సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

# యశోదలో భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్ కు అత్యాధునిక వైద్యం




మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్,తెలంగాణ )ప్రజనన వయసులో ఉన్న మహిళల్లో గర్భాశయ ఫైబ్రాయిడ్ లు అనేవి సాధారణంగా కనిపించే గైనకాలజీ సమస్యలలో ఒకటని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ ప్రముఖ ప్రసూతి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ జోత్స్న అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య బృందం మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో చిన్న ఫైబ్రాయిడ్లు లక్షణాలు లేకుండా ఉండిపోతే.. భారీగా ఉన్న ఫైబ్రాయిడ్లు తీవ్రమైన కడుపునొప్పి అధిక మాసిక రక్తహీనత వంటి సమస్యలు ఏర్పడి జీవన నాణ్యతలో గణనీయమైన తగ్గుదల ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా యువ మహిళల్లో గర్భాశయాన్ని సంరక్షిస్తూ భారీ ఫైబ్రాయిడ్లు తొలగించడం అనేది అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సగా తెలిపారు. భారీ అనేక ఫైబ్రాయిడ్ లు ఉన్న సందర్భాల్లో సాంప్రదాయ ఓపెన్ శస్త్ర చికిత్స ద్వారా అధిక రక్తస్రావం.. దీర్ఘకాల ఆస్పత్రి, శస్త్రచికిత్స అనంతరం సంక్లిష్టతలు.. వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అయితే హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ లో అత్యాధునిక లాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్రచికిత్స విధానాల మూలంగా పై బ్రాయిడ్ లు సురక్షితంగా తొలగించడం సాధ్యమవుతుందన్నారు. గత మూడు నెలలుగా తరచూ కడుపు నొప్పితో అధిక అసమాన మాసిక రక్తస్రావ సమస్యతో ఇటీవల ఓ 29 సంవత్సరాల మహిళ యశోద హాస్పిటల్ లో చేరినట్లు తెలిపారు.తను ప్రతి 21 రోజులకు ఒకసారి ఐదు నుంచి ఏడు రోజుల పాటు మాసిక ధర్మం ఉండటం.. రోజు అనేక శానిటరీ ప్యాడ్స్ వినియోగించాల్సిన పరిస్థితి రావడం మూలంగా ఇబ్బందులు పడినట్లు తెలిపారు.దీంతో ఆమెకు యశోదలో అల్ట్రా సౌండ్ ఎమ్మారై పరీక్షలు చేయగా సుమారు ఇరవై సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న భారీ పెడెంక్యులేటెడ్.. సబ్ సీరోసల్.. ఫైబ్రాయిడ్లు తో పాటు వివిధ పరిణామాల్లో ఇన్ ట్రామ్యురల్ ఫైబ్రాయిడ్ లు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో ఆమెకు జనరల్ అనస్తీసియా కింద లాప్రోస్కోపిక్ మయోమెక్టమీ శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. భారీ ఫైబ్రాయిడ్ తో పాటు ఇతర ఫైబ్రాయిడ్లను సురక్షితంగా తొలగించి గర్భాశయ గోడను జాగ్రత్తగా పునర్నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోలుకుంటున్నారు. అందుకే మహిళలు పొత్తికడుపు నొప్పి విషయంలో జాగ్రత్త వహించాలని కోరారు. తాను ఇప్పటికీ తొమ్మిది వేలకు పైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ జోత్స్న తెలిపారు. సమావేశంలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేట హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చీదర శ్రీనివాస్, వాసు కిరణ్ రెడ్డి ఉన్నారు.

# మహిళ క్రికెట్ కుమారి స్రవంతిని జాతీయస్థాయిలో రాణించేందుకు అవసరమైన క్రికెట్ సామాగ్రి రోజువారి

ఖర్చుల కింద లక్ష రూపాయలు స్పాన్సర్ చేస్తున్న మైత్రి సేవ పౌండేషన్ ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణులు





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 08 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మైత్రి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు వ రా ట్లా డ ు తూ రా భవిష్యత్తులో కుమారి స్రవంతి మహిళా క్రికెట్ రంగంలో దేశానికి ఆడాలని అలాగే ఉన్నత శిఖరాల అందుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు స్రవంతి క్రికెట్ రంగంలో లక్ష్యసాధన కోసం కృషి చేయాలని కోరారు ఒక సంవత్సరం పాటు స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చిన మైత్రి సేవ ఫౌండేషన్ను నిర్వాహకులను వారు అభినందించారు ఈ సమావేశంలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చల్మన్ నాయుడు వైస్ చైర్మన్ తిరుపతయ్య నరసింహారెడ్డి, స్రవంతి తండ్రి శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొని స్రవంతిని అభినందించారు పీఠాధిపతి శివ స్వామి మాట్లాడుతూ కుమారి స్రవంతి క్రికెట్ రంగంలో జాతీయస్థాయిలో పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా 25 వేల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు

# పార్టీలు మారే గుంట నక్కలను నమ్మొద్దు

బిజెపి అభ్యర్థి అంబికా శ్రీనివాస్



నారాయణపేట ఫిబ్రవరి 8(లోకల్ గైడ్ ప్రతినిధి): పూటకో పార్టీ మారే గుంట నక్కలను నమ్మొద్దని హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండురెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నారాయణపేట మున్సిపా లిటీలోనీ 15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ తరపున ఆయన ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొం దాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి లక్ష్మీ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

# కన్విక్షన్ల శాతాన్ని పెంచాలి

–సైబరాబాద్ పోలీస్ 'రివార్డ్ మేళాలో సీపీ డాక్టర్ ఎం. రమేష్

–ఉత్తమ పనితీరు కనబరిచిన 64 మందికి రివార్డులు



సైబరాబాద్, లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి క్రిమినల్ కేసులలో పటిష్టమైన ఆధారాలతో నేరాన్ని నిరూపించి, దోషులకు శిక్ష పడేలా చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం చేకూరుతుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను నిర్వహించిన 'రివార్డ్ మేళా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నేర నిరూపణ లో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, ప్రాసి క్యూటర్లను అభినందించి ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు. గత ఏడాది అక్టోబరు 1 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు మొత్తం 12 కీలక కేసులలో నిందితులకు ఏడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్షలు పడినట్లు సీపీ తెలిపారు. ఈ కేసులలో సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ ద్వారా శిక్షలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ విజయాలలో కీలక పాత్ర పోషించిన 15 మంది పీపీలు, ఏపీపీలు, 17 మంది విచారణాధికారులు (ఐఓలు), 19 మంది కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు,13 మంది లైజన్ ఆఫీసర్లు కలిపి మొత్తం 64 మందికి రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ముఖ్యంగా పోక్సో హత్యలు, ఆర్థిక నేరాలు, చైన్ స్నాచింగ్ వంటి తీవ్రమైన కేసులలో కన్విక్షన్ రేటు మరింత పెరగాలి. దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు అత్యంత కీలకం. చిన్న పొరపాటు జరిగినా కేసు బలహీనపడే ప్రమాదం ఉంటుంది. పది, ఇరవై ఏళ్ల శిక్షలు లేదా జీవిత ఖైదు పడిందంటే అది దర్యాప్తు, ప్రాసిక్యూషన్ బృందాల సమష్టి కృషి ఫలితమే అని అన్నారు. అలాగే కేసుల పురోగతిపై జోనల్ డీసీపీలు ప్రతి నెలా పీపీలు, ఏపీపీలతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం మధ్య సమన్వయం ఉన్నప్పుడే నేరస్తులకు కఠిన శిక్షలు పడతాయని తెలిపారు. నిజాయితీగా పని చేసి బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.మంజులా దేవి, డీసీపీలు శ్రీనివాస్, రితిరాజ్, శేషాద్రిని రెడ్డి, టి.అన్నపూర్ణ, ముత్యం రెడ్డి, వై.వి.ఎస్. సుధీంద్ర, శోభన్ కుమార్, రంజన్ రతన్ కుమార్, సృజన కర్నం, సంజీవ్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపేట పరిరక్షణ బిజెపి కే సాధ్యం కాంగ్రెస్ కు ఓటేస్తే జిల్లా పోతది...ఆస్పత్రి రాదు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి

ఎన్నికల ఇంఛార్జి రాజ్ కుమార్ పాటిల్,నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ ప్రతినిధి) నారాయణపేట పట్టణ పరిరక్షణ బీజేపీకే సాధ్యమని ఎన్నికల ఇంఛార్జి రాజ్ కుమార్ పాటిల్,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని కోరారు.ఆదివారం నారాయ ణపేటలో బిజెపి రాష్ట్ర నాయ కులుకే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఇంఛార్జి శ్రీకాంత్ తో కలిసి విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే కొట్లాడి సాధించుకున్న నారాయణపేట జిల్లా పోతుందని జిల్లా ఆస్పత్రి తిరిగి పట్టణానికి రాదని హెచ్చరించారు.బిజెపిని గెలిపిస్తే జిల్లా ఉంటుంద ని,ఆస్పత్రి తిరిగి వస్తుందని స్పష్టం చేశారు.మున్సిపాలిటీ లలో కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీఅన్నారు.అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వ లేదనివిమర్శించారు.మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదనిఅన్నారు.అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తు న్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు.గతంలో గత మంత్రులు పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 20 కోట్లు ప్రకటించారనీ గుర్తు చేశారు.ఇప్పటికి వరకు ఒక్క పైసాఇవ్వలేదన్నారు.అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభు త్వం నిధులు ఇస్తుంటే దానిని రాష్ట్ర ప్రభు త్వం ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ మంత్రు లు,ఎమ్మెల్యేలు చేస్తు తప్పుడు ప్రచారం చేసుకుం టు న్నారనీ మండిపడ్డారు.అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారనీ విమ ర్శించారు.అమృత్ పథకంలో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందనీ అన్నారు.కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని చెప్పా ల్సిన కక్కుర్తి హడావిడి మంత్రులకు ఎందుకనీ ప్రశ్నించారు.కేంద్రానికి పన్ను లు కడితే ఇస్తుందనీ ఆ నిధు లే రాష్ట్రానికి వస్తున్నా యని అని కొందరు మాట్లాడుతు న్నారనీ అన్నారు.తెలంగాణ దేశంలో ఉందా లేదా అని అడుగుతున్నానని అన్నారు.ప్రజలు కడుతున్న పన్నుల నుంచి కాకుండా కాంగ్రెస్ నేత ల ఇండ్ల నుంచి ఆస్తులుఅమ్మి రాష్ట్ర ప్రభుత్వం నడుపుతు న్నారాచెప్పాలన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కాంగ్రెస్ ,బి ఆర్ ఎస్ ఒక్కటేనని పదేళ్లు బి ఆర్ ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ రెండున్న రేళ్లుగా దోచుకుంటున్నాయని అన్నారు.అవినీతిలో కూరుకుపోయిన బి ఆర్ ఎస్,కాంగ్రెస్ లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలని కోరారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో నారాయణపేట జిల్లా తొలగి స్తారనే ప్రచారం జరుగు తుందన్నారు.నారాయణపేట జిల్లా తొలగిస్తేఊరుకునేది లేదనీ,నారాయణను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నా రు.ఈసమావేశంలో జిల్లా బిజెపి ,ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,మీడియా ఇంఛార్జి కిరణ్ పాల్గొన్నారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం
## పుర ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టండి

బిజెపి ఇంఛార్జ్ రాజ్ కుమార్ పాటిల్



నారాయణపేట ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ ప్రతినిధి) కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్య మని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని ఎన్నికల ఇంఛార్జ్ సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటి ల్ ,బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండురెడ్డి ఓటర్లను కోరారు.ఆదివారం నారాయ ణ పేట మున్సిపాలిటీలోని 7వ వార్డులో బిజెపి అభ్యర్థి డి.మల్లేష్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చి న పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్న మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లి గవ్వ ఇవ్వలే దనివిమర్శించారు.అంతేకాకుండా నారాయణపేట ప్రజల కు వైద్యం దూరం చేశారని అన్నారు.ఆస్పత్రిని పట్టణం నుంచి దూరంగా తరలించ డంతో ప్రజలు వైద్యానికి నోచుకోక ప్రాణాలు గాల్లో కుస్తున్నాయని అన్నారు.కాని మాటలు మాత్రం కోట్లు చేత ల్లో చిల్లి గవ్వలేదని అన్నారు. అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తున్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడు తున్నారని అన్నారు.అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని విమ ర్శించారు. అమృత్ పథకంతో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందని అన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం లేకుండా ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో ఆలస్యం చేస్తుందనీఅభివృద్ధి కుంటు పడుతుందనీ విమర్శించారు.కేంద్రం ఇచ్చే నిధులు మేము చెప్తుకుంటాం రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మీరు చెప్పి దమ్ముంటే ఓట్లు అడ గండి అని సవాల్ చేశారు. రాజకీయాలు కాదు, అభి వృద్ధి కోసం పార్టీలకు అతీ తంగా కలసి పని చేయాల న్నారు.అభివృద్ధి లో మార్పు చూపారా..? అవినీతిలో మార్పు చూపారా..? అని ప్రశ్నించారు.బి ఆర్ ఎస్,కాం గ్రెస్ దొందూ దొందేనని అన్నారు.ప్రజలను మోసం చేసే స్టైల్ లో మాత్రమే మార్పు తెచ్చారని అన్నారు.కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలనికోరారు.నారాయణపేట జిల్లా తొలగిస్తే ఊరుకునేది లేదని, నారాయణపేట ను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు

## ప్రగతి కోసం బిజెపి కి పట్టం కట్టండి
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రగతి కోసం నారాయ ణపేట మున్సిపాలిటీలో బీజేపీకి పట్టం కట్టాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీ లు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.ఆదివారం నారాయ ణపేట మున్సిపాలిటీలోనీ 21 వార్డులో బిజెపి అభ్యర్థి ప్రభా కర్ కమలాపూర్ ను గెలిపిం చాలని కోరుతూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మున్సిపా లిటీ ఎన్నికల్లో గెలుపొందా లని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నా రు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని చేస్తే చూపిం చాలని సవాల్ చేశారు. కాంగ్రె స్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తర లించి వైద్యం దూరం చేయడ మేనని ద్వజ మెత్తారు. పట్ట ణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించు కొని పూటకో పార్టీ మారే వ్య క్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజే పీని గెలిపిస్తే ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థులను ఆదరించాలని గెలిపించాలని కోరారు.

## మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 80 శాతం గెలుస్తామని మునిసిపల్ చైర్మన్లు కూడా కాంగ్రెస్

పార్టీ వాళ్లే ఉంటారు సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిపిసిసి ధీమా వక్తం చేశారు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 08( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 80 శాతంగెలుస్తామని మునిసిపల్ చైర్మన్లు కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్లే ఉంటారు సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిపిసిసి తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కానీ సంక్షేమ పథకాలు గాని ఆరు గ్యారెంటీలు గాని ప్రజల దగ్గరకి తీసుకువెళ్లి పథకాలను అమలు చేస్తున్నారు మరి బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం వలన పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు ఇద్దరు తోడు దొంగలు బిజెపికి ఓటేసిన బిఆర్ఎస్ కు వేసినట్టే బిఆర్ఎస్ కి ఓటు వేసిన బిజెపి కి వేసినట్టే వీళ్ళ ఇద్దరికీ ఓటు వేస్తే తుంగల వేసినట్టే ఎందుకంటే టిఆర్ఎస్ గతంలో 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపించారు కానీ ప్రజలకు వాగ్దానాలు చేసినవి శూన్యం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు మరి దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మరి ప్రజలకు మోసం చేసినందుకు తగిన బుద్ధి చెప్పడం జరిగింది మరి రెచ్చిపోయి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గానీ బీజేపీ ఎంపీలు గాని మతాల గురించి రెచ్చగొట్టి ప్రయత్నం చేస్తున్నారు సీజన్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కానీ సంక్షేమ పథకాలు గాని ఆరు గ్యారెంటీలు గాని ప్రజల దగ్గరకి తీసుకువెళ్లి పథకాలను అమలు చేస్తున్నారు మరి బిజెపి బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం వలన పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు ఇద్దరు తోడు దొంగలు బిజెపికి ఓటేసిన బిఆర్ఎస్ కు వేసినట్టే బిఆర్ఎస్ కి ఓటు వేసిన బిజెపి కి వేసినట్టే వీళ్ళ ఇద్దరికీ ఓటు వేస్తే తుంగల వేసినట్టే ఎందుకంటే టిఆర్ఎస్ గతంలో 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపించారు కానీ ప్రజలకు వాగ్దానాలు చేసినవి శూన్యం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు మరి దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మరి ప్రజలకు మోసం చేసినందుకు తగిన బుద్ధి చెప్పడం జరిగింది మరి రెచ్చిపోయి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గానీ బీజేపీ ఎంపీలు గాని మతాల గురించి రెచ్చగొట్టి ప్రయత్నం చేస్తున్నారు సీజన్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

- వికారాబాద్ మున్సిపల్ 7 వార్డు పరిధిలో కారు జోరు
- మీ ఇంటికి వస్తా మీ సమస్య తెలుసుకుంటా
- ప్రజల సమస్యలే నా ప్రధాన ఎజెండా

7వ వార్డు అభ్యర్థి చిట్యాల అనంతరెడ్డి



లోకల్ గైడ్: వికారాబాద్:వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ని ఇరు పార్టీల ప్రచారంలో భాగంగా గుడిపల్లి మరియు మద్గుల్ చిట్టాంపల్లి 7వ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చిట్యాల అనంతరెడ్డి మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏడవ వార్డుకు సంబంధించిన వార్డు అభివృద్ధిలో గుడిపల్లి గ్రామంలో తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను కొత్తగా నిర్మిస్తాను, మద్గుల్ చిట్టాంపల్లి గ్రామంలో తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను కొత్తగా నిర్మిస్తాను, వార్డులో ఉన్న వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తానని, గుడిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు చేయిస్తాను, అలాగే మద్గుల్ చిట్టాంపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తాను, ఏడవ వార్డులోని అన్ని సిసి రోడ్లను కూడా వేయిస్తాను. గుడిపల్లి గ్రామంలో వీధి దీపాలు మరియు గుడిపల్లి గేటు నుండి మద్గుల్ చిట్టాంపల్లి వరకు మొత్తం వీధి దీపాలు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి తడి పొడి చెత్త బుట్టలు పంపిణీ చేస్తాను అలాగే ప్రతి ఆదివారం వాడు ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని, ఏడవ వార్డు ప్రజలకు గ్రామస్తులకు యువకులకు టిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏడవ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అజెండాతో అశ్వారావుపేట గడ్డపై మార్పు నినాదం

కంచుకోట దిశగా కాసాని నాగ శేష పద్మ!

30 ఏళ్ల వెనుకబాటుకు చరమగీతం





అశ్వారావుపేట, లోకల్ గైడ్ : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అశ్వారావుపేట ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రమంతా ఒక లెక్క అశ్వారావుపేట ఒక లెక్క అన్నట్లుగా సాగుతున్న ఈ పోరులో, బిఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని నాగ శేష పద్మ 8వ వార్డు అభ్యర్థి దూసుకుపోతున్నారు. గత మూడు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ఆమె సంధిస్తున్న అస్త్రాలు ప్రత్యర్థుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే 30 ఏళ్లుగా అశ్వారావుపేట చూడని అభివృద్ధిని చేసి చూపిస్తా అంటూ ఆమె ఇస్తున్న హామీ ఇప్పుడు సామాన్య ఓటర్లలో ఆశలు రేకెత్తిస్తోంది. మౌలిక వసతులే అజెండాగా, సామాన్యుడే కేంద్రబిందువుగా ఆమె సిద్ధం చేసిన మానిఫెస్టో అశ్వారావుపేట భవిష్యత్తును మార్చే దిక్సూచిలా కనిపిస్తోందికాసాని నాగ శేష పద్మ తన ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్న అంశాలు అనేకం ఉన్నాయి. గత పాలకులు పేదల ఇళ్లను జెసిబిలతో కూల్చిన చరిత్రను గుర్తు చేస్తూ, తాను గెలిచిన వెంటనే ప్రభుత్వ భూములను సర్వే చేయించి, అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇస్తానని ప్రకటించడం పేద వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. సరైన రికార్డులు లేక ఇబ్బంది పడుతున్న గృహ యజమానులకు ఊరటనిస్తూ మున్సిపల్ రికార్డుల్లో ఉచితంగా నమోదు చేస్తామన్న హామీ మధ్యతరగతి ప్రజల మద్దతును కూడగడుతోంది. మండల కేంద్రానికి వచ్చే ప్రజల కోసం 30 ఏళ్లుగా లేని 'మరుగుదొడ్ల సౌకర్యం, వంగిపోయిన ఇదిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు, ప్రతి చివరి ఇంటికి వీధిలైట్లు, రక్షిత మంచినీరు అందిస్తామని, ఇలా ప్రతి చిన్న సమస్యపై ఆమెకు స్పష్టమైన విజన్ ఉందంటున్నారు. రింగ్ రోడ్ లోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద రోడ్డు వెంబడి షెడ్లు వేసుకొని పని చేసుకుంటున్నా అనేకమంది కార్మికులను రహదారి విస్తరణ పేరుతో దుకాణాలు కూల్చేశారని, వారికి మున్సిపల్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే మాంసం, చేపలు, కూరగాయల విక్రయదారుల కోసం ఆధునిక మార్కెట్ విభాగాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇటువంటి నిర్ణయాలు వ్యాపార వర్గాలను విరివిగా ఆకర్షిస్తున్నాయని చెప్పవచ్చు. అశ్వారావుపేట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా కోతుల బెడద విపరీతంగా ఉందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కోతులు బెడద లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.నిరుపేదలకు అందే పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా అసలైన లబ్ధిదారులకే పథకాలు అందేలా చూస్తానని, పారదర్శకతే తన ప్రాధాన్యతని ఆమె స్పష్టం చేస్తున్నారు. సామాన్యులకు పెద్దపీట వేస్తూ, విద్యా సంస్థల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ఆమె తీసుకున్న సంకల్పం విద్యావంతులను సైతం ఆలోచింపజేస్తోంది.గత పాలకులు సమస్యలను గాలికొదిలేస్తే కాసాని నాగ శేష పద్మ మాత్రం పరిష్కారాన్ని గుమ్మం ముందుకు తెస్తానంటున్నారు. ఈ జోరు చూస్తుంటే అశ్వారావుపేట మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, ప్రత్యర్థులకు డిపాజిట్లు దక్కడమే కష్టమని స్థానికంగా విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## అభివృద్ధి కోసం బిజెపి నీ గెలిపించండి
## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 8లోకల్ గైడ్:అభివృద్ధి కోసం నారాయ ణపేట మున్సిపాలిటీలో బీజేపీని గెలిపించాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా బిజెపి కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. నారాయణపేట మున్సిపా లిటీలోనీ 10 వ వార్డు బిజెపి అభ్యర్థి సిద్ధి విశాలాక్షి తరపున వారు ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ద్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## అవకాశవాదులను ఓడించండి
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 8లోకల్ గైడ్: మున్సిపల్ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి బిజెపి అభ్యర్థులను గెలిపిం చాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం నారాయణపేట పట్టణంలోని 22వ వార్డు బిజెపి అభ్యర్థి నందు నామాజీ నీ ఆదివారం గెలిపిం చాలని భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశవాదులు పట్టణాన్ని భ్రష్టు పట్టించారని అభివృద్ధి మరిచి అవినీతి పెంచేశారని అన్నారు.ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తారు అని గుర్తించి అభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టాలని కోరారు.

## అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా

బిజెపి అభ్యర్థి సత్య రఘుపాల్



నారాయణపేట ఫిబ్రవరి 7 లోకల్ గైడ్: ఆదరించి గెలిపిస్తే అందుబా టులో ఉంటానని నారాయణ పేట మున్సిపల్ 1 వ వార్డు బిజెపి అభ్యర్థి సత్య రఘు పాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశా రు.ఆదివారం వార్డులో భారీ ఎత్తున మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలు సని ప్రజల సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా పని చేస్తా నని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## బిజెపి తోనే భవిష్యత్తు
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ

నారాయణపేట ఫిబ్రవరి 8లోకల్ గైడ్: రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని బిజెపి తోనే భవిష్యత్తు అని బిజెపిరాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.ఆదివారం నారాయణపేట పట్టణంలోని 15 వ వార్డులో బిజెపి అభ్యర్థి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ తర పున ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. దేశవ్యా ప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవు తున్నదని రాష్ట్రంలో గ్యారెంటీలు అమ లు చేయకుండా ప్రజల విశ్వా సం కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్న రేళ్లు కావచ్చిన ఏమాత్రం అభి వృద్ధి జరగలే దన్నారు. నారా యణపేట అభివృద్ధి కావా లంటే పెద్ద ఎత్తున నిధులు వేస్తే తప్ప అభివృద్ధి కాదన్నా రు.బీజేపీ నీ గెలిపిస్తే కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చుకుందము అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసా లేదు.వృద్ధులకు 4వేల పెన్షన్ అన్నారు రాలేదు.18 ఏళ్లు దాటిన మహిళలకు 2500 రూపాయలు ఇప్పటికి ఇవ్వడం లేదు అని దెప్పి పొడిచారు.ఇందిరమ్మ ఇండ్లు రావాలంటే.. కాంగ్రెస్ కి ఓటు వేయాలని భయపెడు తున్నా రనీ ఆరోపించారు.ఎన్ని సార్లుప్రజలను మోసం చేస్తా రనీ ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి సీఎం అయితే పాలమూరు బాగుపడుతుందని ఎమ్మెల్యే లను గెలిపించారు రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందనీ నిల దీశారు.కేసీఆర్ అప్పులు చేసి పోయాడు.ఖజానా ఖాళీ అయ్యిందని చెబుతు న్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్తితి తెలియ దా..?అని ప్రశ్నించారు. కాంగ్రె స్ జుటా మాటలు నమ్మకండి అని..బీజేపీ అప్పుడే చెప్పిందన్నారు.కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటు వేస్తే.. ప్రజలను చేశారనీ విమర్శించారు.కేంద్ర ప్రభు త్వం తక్కువ వడ్డీకి చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తుందనీ ఉపాధి కల్పించిందన్నారు.మతాల మధ్య కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంద న్నారు.ఊర్లలోహిందూ,ముస్లిం బేధాలు ఉండవు.. అంద రం ఒక్కటే అనే భావ నలో మనం ఉంటాంకానీ రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ దుష్ప్ర చారం చేస్తుందనీ విమర్శించా రు.అఖండ భార తదేశంలో హిందూ, ముస్లిం,క్రిస్టియన్, సిక్కు అందరూ ఒక్కటే అని ప్రధాని మోదీ పని చేస్తు న్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృ ద్ధి చెందినప్పుడే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందనీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తుందన్నారు.నారాయణపేట మద్దూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.

## ముకుందాపురం వద్ద జరిగిన
## కారు ప్రమాద సంఘటనపై రెవెన్యూ
## పోలీస్ ఫైర్ ఎస్డిఆర్ఎఫ్ బృందాలు తక్షణ సహాయ చర్యలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 ( లోకల్ గైడ్) నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనపై రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ముకుందాపురం వద్ద సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు సంఘటన జరగడానికి గల కారణాలను, కారు ప్రమాద సంఘటనలో చనిపోయిన వారి వివరాలను, ఇతర వివరాలను స్థానికులు,అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే విషయం పై ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం ,కంప సాగర్ కు చెందిన భార్యా భర్తలు పుల్లయ్య, పద్మ లు ప్రయాణిస్తున్న కారు ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ లో ఆదుపుతప్పి పడిపోవడం జరిగిందని, విషయం తెలిసిన వెంటనే రెవిన్యూ, పోలీస్, ఫైర్,గజ ఈతగాళ్ళు,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు ప్రమాద స్థలాన్ని చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే రాత్రి సమయమైనందున కారును వెంటనే బయటకు తీయలేకపోవడం జరిగిందని, ఆదివారం ఉదయం రెస్క్యూ బృందాలు కారును బయటికి తీశాయని, అలాగే ప్రమాదంలో మృతి చెందిన పద్మ మృతదేహం లభ్యం కాగా భర్త పుల్లయ్య మృతదేహం దొరకాల్సి ఉందని, అన్ని బృందాలు ఆదివారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని వెలికి తీస్తామని, ఈ సంఘటనలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం కూడా తమతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ శనివారం రాత్రి 7:30 ప్రాంతంలో ముకుందాపురం వద్ద ఎన్ఎస్పీ కెనాల్ లో కారు అదుపుతప్పి



పడిపోయిన సంఘటనలో రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాయని, కారును వెంటనే గుర్తించినప్పటికీ చీకటి కారణంగా శనివారం వెలికితీయలేకపోయామని, ఆదివారం ఉదయమే కారు ను బయటకు తీయడం జరిగిందని, అలాగే చనిపోయిన మహిళ మృతదేహాన్ని కూడా వెలికి తీశామని, అన్ని శాఖల సమన్వయం, సహకారంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని కూడా వెలికి తీస్తామని తెలిపారు.రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై . అశోక్ రెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, స్థానిక రెవెన్యూ,పోలీస్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# సేవే మార్గం... అభివృద్ధి నా లక్ష్యం

- గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి బాధ్యత నాది

- వార్డు ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలి

21వ వార్డు ఎంఐజి అభ్యర్థి డాక్టర్ సి కవిత



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 08 :వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 21వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ సి కవిత ర్యాలీగా గడపగడపకు ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేసి ప్రజలు మమ్మల్ని గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ సి కవిత మాట్లాడుతూ.. ప్రచారంలో భాగంగా వారు ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయల్లోకి వచ్చానని ఓటర్లతో వారన్నారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానని ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రజా పాద సేవ చేస్తాను.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో సజీవంగా ఉన్నాయన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా 21వ వార్డులో మిగిలిపోయిన పనులను మళ్లీ పునర్ ప్రారంభిస్తామని ఆమె అన్నారు. 21వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దేందుకు బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ సి కవిత కట్టుబడిఉంటాను. బిజెపి మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ... వృద్ధులకు వృద్ధాప్య, వితంతువులకు పెంఛన్ పుట్టిన పసికూన మొదలు పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు నిస్వార్థంగా అందిస్తాం .ఓటర్లకు ఏ కష్టం వచ్చినా బిజెపి పార్టీ అభ్యర్థి వెన్నంటి ఉంటారని వార్డు లో అండర్ డ్రైనేజీ,సిసి రోడ్లు, వీధిలైట్లు సీసీ కెమెరాలు మొదలగు ఇతర ప్రజా సంక్షేమానికి పాటుపడుతారన్నారు. ఈ కార్యక్రమంల బిజెపి వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వార్డులో భారీ ర్యాలీ ని వేయిల సంఖ్యలో మహిళలు, యువకులు పెద్దలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి..



- గతంలో ఆరు కల్వర్టులు, సిసి రోడ్డు పనులు పూర్తి.

- మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేద్దాం.

- ఒకటో వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మహేశ్వరి.

లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల్లో రెండోసారి మీ ఓటు ద్వారా నన్ను ఆశీర్వదించండి అని ఒకటో వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నీలి మహేశ్వరి, శివశంకర్ వార్డు ప్రజలను వేడుకున్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఉన్న మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, వంటివి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలే గుర్తు చేశారు. వార్డు ప్రజలు రెండోసారి ఆశీర్వదిస్తే సంపూర్ణ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

# ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి..

- కేంద్రం నిధులతో వార్డు అభివృద్ధి.

- 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణ.



లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పక్షాన ఒక అవకాశం ఇచ్చి గెలిపించండి... కేంద్రం నిధులతో వార్డును అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వీధి గుండా బ్యాండ్ బాజాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి వార్డు అభివృద్ధికి పాట పడతానన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడించారు.

# అధికార పార్టీని గెలిపించండి..

- మీ నమ్మకాన్ని వమ్ము చేయను.

- వార్డు సంపూర్ణ అభివృద్ధికి పాటుపడతా.

- 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి విజయభాస్కర్.



లోకల్ గైడ్/ తాండూర్: వార్డు అభివృద్ధి కోసం అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించండి అని 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి విజయభాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నాయకులు, వార్డు ప్రజలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 28వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సమస్యల నుంచి సంపూర్ణంగా అభివృద్ధి చేసుకుందామని వార్డు ప్రజలను వేడుకున్నారు. ఈ ప్రచారంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలో గడపగడపకూ

-ప్రచారంలో కాంగ్రెస్ నాయకుడు..మిరియాల ప్రీతమ్



ఇబ్రహీంపట్నం, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ని ఎన్నికల కోఆర్డినేటర్‌గా నియమించిన అనంతరం, ఆయన నేతృత్వంలో గత మూడు రోజులుగా మున్సిపల్ పరిధిలో గడపగడపకూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ చురుకుగా పాల్గొంటూ ప్రజలతో నేరుగా మాట్లాడి, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాల కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలలో మంచి ఆదరణ ఉందని అన్నారు. ఈ సానుకూల స్పందనతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని మొత్తం 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ గడపగడపకూ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 27వ వార్డులో ప్రజల అపూర్వ స్పందన.

- చేతి గుర్తుకే ఓటు అంటూ వార్డు ప్రజల మద్దతు.

- వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ విస్తృత ప్రచారం.



లోకల్ గైడ్/ తాండూర్: మున్సిపల్ ఎన్నికల వేళ 27వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప, మల్లేశం గెలుపు కోసం వార్డు ప్రజలు అపూర్వ మద్దతు తెలుపుతున్నారు. కచ్చితంగా హస్తం గుర్తుకే ఓటు వేస్తామని ముందుకు వస్తున్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలు స్వతగా ముందుకొచ్చి స్వరూపక్క గెలుపే లక్ష్యంగా నినాదాలు చేశారు. తప్పకుండా భారీ మెజార్టీతో గెలిపిస్తామని కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ... అధికార పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుంది. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే వృధా అవుతుందని అన్నారు. మనోహర్ రెడ్డి మనకు అండగా ఉన్నారు. ఆయన సహకారంతో సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిఎస్ డైరెక్టర్ మల్లేశం, దౌలయ్య, వడ్డే శ్రీను, బస్వరాజ్, శకుంతల, మోహిత్, పునీత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన

-కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, అవసరమైన సరుకులు అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమని అన్నారు. స్టోర్ యాజమాన్యం మారుతీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కష్టమర్ల నమ్మకాన్ని సంపాదించి వ్యాపారాన్ని మరింత విస్తరించి, భవిష్యత్తులో మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు సీనియర్ నాయకులు పి. శ్రీనివాస్ చౌదరి, డాక్టర్ రమేష్ గౌడ్, టీ.రజనీకాంత్, యాదగిరి, తాడేం మహేందర్, అజ్జు, వెంకటేష్ పటేల్, అభి అక్షయ్, మొహ్మద్ వసీం తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన

జిల్లా వ్యాప్తంగా 3343 మంది హాజరు

పేట జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం షేర్ కృష్ణారెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 8 లోకల్ గైడ్: 2002వ సంవత్సరం నుండి జరుగుతున్న పదవ తరగతి విద్యార్థులకు షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ కు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందనలభించింది.జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతో పాటు అదనంగా కొన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాలలో కలిపి 3343 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో జరిగిన ఈ పరీక్షలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా రాణించేం దుకు ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని నిర్వా హకులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు.రెండు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలో అధికారులు, ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యాభిమానులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు అందరి సహకారం ఎంతో ఉందని ఈ సందర్భం గా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలబడమే లక్ష్యంగా పోటీ పరీక్ష నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 8లోకల్ గైడ్:మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభా వాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాలో 04 మున్సిపా లిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్య మాలలో షేర్ చేసిన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్ ,ట్విట్టర్ ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపు లలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడి యోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసు లు నమోదు చేయబడు తాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.. జిల్లాలో ఈ తరహా కార్యక లాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమ నిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలి స్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టు లు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాల ని ఎస్పీ సూచించారు.

# ఆల్ ఇండియా స్థాయిలో రిషికేష్ ఘన విజయం

-లాంగ్ జంప్, రన్నింగ్‌లో గోల్డ్ మెడల్స్-కప్ సాధించిన తెలంగాణ విద్యార్థి



మహబూబ్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ముంబయి: ఎస్‌వీకేఎం స్కూల్స్ ఆధ్వర్యం లో ముంబయిలో నిర్వహించిన ఆల్ ఇండియా స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణకు చెందిన విద్యార్థి రిషికేష్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.వి.కృష్ణకిశోర్, ఏఓ (నవాబ్‌పేట్) మనవడు అయిన రిషికేష్, లాంగ్ జంప్, రన్నింగ్ విభాగాలలో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి గోల్డ్ మెడల్స్‌తో పాటు కప్‌ను గెలుచుకుని జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నాడు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య జరిగిన ఈ పోటీలలో రిషికేష్ చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల క్రీడా నిపుణుల ప్రశంసలు అందుకుంది. అతని విజయం కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గురువులు, క్రీడా శిక్షకులు రిషికేష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించడం రిషికేష్ క్రీడా ప్రతిభకు నిదర్శనం. లాంగ్ జంప్, రన్నింగ్ రెండింటిలో విజయం సాధించడం అతని శారీరక దృఢత్వం, నిరంతర సాధనను ప్రతిబింబిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఆల్ ఇండియా స్థాయిలో రాణించగలరనే విషయానికి రిషికేష్ విజయం ప్రేరణగా నిలుస్తోంది. ఈ విజయం భవిష్యత్‌లో రాష్ట్రానికి, దేశానికి క్రీడా రంగంలో మరిన్ని ప్రతిభావంతులను అందించే దిశగా ఆశాజనక సంకేతం.

# సుప్రజా హార్మోని విల్లాస్‌లో సన్మాన సభ

-ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సుప్రజా హార్మోని విల్లాస్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభకు పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమీన్పూర్ ప్రాంత అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సుప్రజా హార్మోని విల్లాస్ వాసులు చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ రెడ్డి, కొల్లూరు యాదగిరి, సుప్రజా ప్రవీణ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, రాములు, చౌటకూరి మహిపాల్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, తుమ్మల ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీష్ రావుతో

-కలిసి రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర మాజీ తన్నీరు హరీష్ రావుతో కలిసి ఘనంగా నిర్వహించిన రోడ్ షో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీ లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, నందిగామ వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, సీనియర్ నాయకులు దాసు యాదవ్, తెల్లారి రాములు, మహేంద్ర రెడ్డి, నల్ల మాధవ్ రెడ్డి, చౌటకురి నరసింహ రెడ్డి, చౌటకురి మహిపాల్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, ఈశ్వర్, నాగరాజు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, తుమ్మల ప్రతాప్ రెడ్డి, దీపక్ రెడ్డి, ఆర్కల నిఖిల్ రెడ్డి, సుశాంత్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ మార్షల్స్‌కు రు.1 లక్ష ప్రమాద బీమా

-సైబరాబాద్ పోలీసుల కీలక నిర్ణయం..సీపీ డాక్టర్ ఎం. రమేష్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కీలక నిర్ణయం తీసుకుంది. కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రు.1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) ఆధ్వర్యంలో, స్కోర్-10 సంస్థ ఆర్థిక సహకారంతో ఈ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ మార్షల్స్‌కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ట్రాఫిక్ మార్షల్స్‌కు చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపును కల్పించామని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి ఆర్థిక భరోసా కల్పించాల నే ఉద్దేశంతో ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. బీమాతో పాటు ట్రాఫిక్ మార్షల్స్‌కు ప్రాథమిక చట్టపరమైన అవగాహన, “నో హాంకింగ్” వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.స్కోర్-10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు అభినందనీయమని, అత్యవసర సమయాలలో వారు ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్ భద్రతకు స్కోర్-10 సంస్థ తరపున ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ..ట్రాఫిక్ నిర్వహణతో పాటు ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్‌తో పాటు పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

# కార్మికుల భద్రతపై కొల్లూరు పోలీసుల అవగాహన సదస్సు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకొని కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహోమ్ సాయుక్ క్లబ్ హౌస్ వద్ద శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ మాట్లాడుతూ..నిర్మాణ ప్రాంగణాలలో పనిచేసే ప్రతి కార్మికుడి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. నిర్మాణ ప్రాంతాలలో చట్టబద్ధంగా నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. అలాగే కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వారి హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొల్లూరు ఎస్‌హెచ్‌ఓ గణేష్ పటేల్ మాట్లాడుతూ..ప్రతి కార్మికుడికి సురక్షితమైన పని వాతావరణం కల్పించడం కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల బాధ్యత అని అన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమానికి సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ అవగాహన సమావేశంలో కొల్లూరు ఇన్‌స్పెక్టర్ గణేష్ పటేల్, కొల్లూరు పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, హెచ్‌ఆర్ మేనేజర్లు, సెక్యూరిటీ మేనేజర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి సుమారు 500 మంది కార్మికులు హాజరై అవగాహన సదస్సును విజయవంతం చేశారు.

# మన్యంకొండలో పద్యనాటక ప్రదర్శనలు

-అతిథుల సమక్షంలో ఘనంగా అభినందన కార్యక్రమం



మహబూబ్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, హైదరాబాద్ వారి సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ-హైదరాబాద్ వారి సహకారంతో శ్రీ మిత్ర కళా నాట్య మండలి (రి.నెం.1240), మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వేదికగా 07-02-2026 శనివారం పద్యనాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె.చెన్నారెడ్డి, బి. నారాయణ, దామోదర్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు కృష్ణ, బాలకిష్టయ్య ముఖ్య అతిథులుగా



హాజరై కళాకారులను, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ మిత్ర కళానాట్య మండలి, మహబూబ్‌నగర్ వారి ప్రదర్శనలో శ్రీ కృష్ణ రాయబారం (పడకసేను), శ్రీ కృష్ణ రాయవారం (వీడకును) పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణుడి దౌత్యం, ధర్మోపదేశం, శాంతి సందేశం హృద్యంగా ఆవిష్కృతమయ్యాయి. అలాగే శ్రీ రామలింగేశ్వర కళానాట్య మండలి, పొన్నకల్ వారి సమర్పణలో శ్రీ రామాంజనేయ యుద్ధం, హరిశ్చంద్ర కాటిసీను పద్యనాటకాలు త్యాగం, సత్యం, భక్తి విలువలను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేశాయి. ఈ సందర్భంగా అభినందన అవార్డుల ప్రదానం భాగంగా కళా-సాంస్కృతిక రంగానికి సేవలందిస్తున్న ప్రముఖులకు అభినందన అవార్డులు అందజేశారు.వి.నారాయణ చారి, పాండురంగా చారి, దత్తాత్రేయ చారి చేతుల మీదుగా ముఖ్య అతిథులైన కె.చెన్నారెడ్డి, బి.నారాయణ, దామోదర్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు కృష్ణ, బాలకిష్టయ్యలకు అభినందన అవార్డులు ప్రదానం చేశారు శనివారం జరిగిన ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయ పద్యనాటకాలకు పునర్జీవం పోసినట్లుగా నిలిచింది. కళాకారుల ప్రతిభ, అతిథుల ప్రోత్సాహం, ప్రేక్షకుల ఆదరణతో ఈ సాంస్కృతిక వేడుక విజయవంతంగా ముగిసింది. ఇలాంటి కార్యక్రమాలు నేటి తరానికి సంస్కృతి విలువలను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ శనివారం జరిగిన పద్యనాటక ప్రదర్శనలు, అభినందన కార్యక్రమం మన్యంకొండను కళా కేంద్రంగా నిలిపాయి.

## హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

- అధికార పార్టీని గెలిపించండి అభివృద్ధిని సాధించుకుందాం

- 31వార్డు కు సంపూర్ణ అభివృద్ధికి పాటుపడతా

- 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి డి.మల్లికార్జున్ గౌడ్



– లోకల్ గైడ్/ వికారాబాద్: వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 31వార్డు అభివృద్ధి కోసం అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించండి అని 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మల్లికార్జున్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నాయకులు, వార్డు ప్రజలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 28వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో సమస్యల నుంచి సంపూర్ణంగా అభివృద్ధి చేసుకుందామని వార్డు ప్రజలను వేడుకున్నారు. ఈ ప్రచారంలో వార్డు ప్రజలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.ఎం.శ్రీనివాస్ రెడ్డి

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్




మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్,తెలంగాణ )భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణంలో బక్కలవాడ హైస్కూల్ కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్‌లి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటి వి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారులి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ,ప్రజాస్వామ్య ,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందని అన్నారు . మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ యుటిఎఫ్ మండల బాధ్యులు శ్రీనివాసరావు సాజిద్ అలీ హరి రాము ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ వెంకటేష్ రవి తరుణ్ కళ్యాణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్18 బిజెపి అభ్యర్థి మారబోయిన సుంకేషిని ఇంటింటి ప్రచారం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 8 .(లోకల్ గైడ్).నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 18వ డివిజన్ బిజెపి అభ్యర్థి మారబోయిన సుకేషిని డివిజన్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్లో బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో లింగంపల్లి యాదగిరి గూడెం యాదగిరి పెండెంనరహరి గుండబోయిన యాదగిరి నాగిరెడ్డి మద్ది రత్నమాల నాగిరెడ్డి గుండు సులోచన నాగమణి రమ శ్రీపాద అరుణ బిజెపి కార్యకర్తలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో వశిష్ఠ స్కూల్ విద్యార్థిని దీక్షితకు మూడవ స్థానం




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బొల్లారం డివిజన్ వైస్సార్ కాలనీ పరిధిలోని వశిష్ఠ స్కూల్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థిని దీక్షిత రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో మూడవ స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ పోటీలను విశ్వం ఎడ్యూటెక్ స్కిల్ కరికులం కంపెనీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించింది. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి విజయం సాధించిన దీక్షిత జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు అర్హత పొందడం విశేషం. చిన్న వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభను కనబరుస్తూ సాధించిన ఈ విజయం విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా వశిష్ఠ స్కూల్ కరస్పాండెంట్ ఎన్.లోకనాథం, ప్రిన్సిపాల్ హైమావతి, ఉపాధ్యాయులు దీక్షితను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా బాకీ పాపయ్య 64వ జయంతి వేడుకలు






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 ( లోకల్ గైడ్).భిజెపి రాష్ట్ర నాయకులు,సికింద్రాబాద్ రైల్వే బోర్డు మెంబర్ బాకి పాపయ్య జయంతి ని పురస్కరించుకుని స్థానిక హైద్రాబాద్ ఇ.సి.ఐ.ఎల్ లో చీర్స్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు అనాధ పిల్లలకి స్వీట్లు , ,పండ్లు పంపిని చెశరు పాపయ్య చెసిన అనేక సేవలూ గుర్తు చేస్కొని కొనియాడారు:తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాడిన తీరును వివరించారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి సంఘం రాష్ట్ర అద్యక్షుడు కట్టెల శివ కూమర్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాకి తరుణ్ తేజ్, ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు ఇమ్మాడి కార్తీక్ రెడ్డి ,బొల్లునరేష్ యాదవ్,థరవత్ కార్తీక్ నాయక్,వీర్ల భాస్కర్ పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ వినియోగించుకుంటు న్న, అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగులు అన్నిటికీ ఫిబ్రవరి 10,11 రోజులలో సెలవులు..

జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 8 .(లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ ,చిట్యాల మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణకై వినియోగించుకుంటున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు, ఇతర భవనాలకు పోలింగ్ ముందు రోజు ,పోలింగ్ రోజున రెండు రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైరా వాసిగా డిప్యూటీ సీఎంగా వైరా అభివృద్ధి బాధ్యత నాది



(లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా పట్టణంలో భారీ ర్యాలీ మరియు కార్నర్ మీటింగ్ నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు మరియు ఇతర స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గారు మాట్లాడుతూ, వైరా ప్రాంతవాసిగా మరియు డిప్యూటీ సీఎంగా వైరా పట్టణ అభివృద్ధి బాధ్యతను పూర్తిగా స్వీకరిస్తానని తెలిపారు. వైరా పట్టణ ఎదుగుదలను ఎవరు అడ్డుకుంటారో చూస్తామని స్పష్టం చేశారు.ఈ మున్సిపల్ ఎన్నికలు కేవలం ఓటింగ్ కార్యక్రమం కాదు, వైరా పట్టణ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని పేర్కొన్నారు. అభివృద్ధి దిశగా



ముందుకు సాగాలా, లేక గత పది సంవత్సరాల మాదిరిగానే పట్టణాన్ని నిర్లక్ష్యం చేయాలా అన్నది ఓటర్లు ఆలోచించి తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరారు.వైరా పట్టణంలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు. శాంతి కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలు, విద్యుత్ సదుపాయం, ఆసుపత్రి, కాలేజీ, డిగ్రీ కళాశాల ఇవి అన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకొచ్చినవని తెలిపారు.రూ.200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వైరా పట్టణానికి వరమని పేర్కొన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని, జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించామని తెలిపారు. ఐటీఐని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అభివృద్ధి చేయడం, పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం వంటి చర్యలు చేపట్టామని వివరించారు.రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిన్న వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.వైరా పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ ఫైల్ వేగంగా ప్రాసెస్ అవుతోందని చెప్పారు.వ్యవసాయాధారిత ప్రాంతమైన వైరాలో ప్రాజెక్టు అభివృద్ధి కోసం కుడి, ఎడమ కాలువలకు లైనింగ్ పనులు చేపట్టామని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండో దశ లైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం ఎంతైనా వ్యయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.గతంలో చెరువు ఒడ్డున ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని ప్రధాన రహదారిపై నిర్మించి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును పెట్టించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆధునిక వసతులతో స్మశానవాటిక అభివృద్ధి, ముస్లిం మైనార్టీ సోదరుల కోసం బడ్జెట్ పెంపు వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వైరాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి, భవిష్యత్ తరాలకు ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుదామని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## 22వ వార్డులో ఘనంగా టీఆర్ఎస్ ప్రచార హోరు పాల్గొన్న చింతకుంటపల్లి సర్పంచ్ పోచమోని రమేష్



లోకల్ గైడ్ కేశంపేట:షాద్ నగర్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నడికూడా అనిత రఘునాథ్ యాదవ్‌కు మద్దతుగా చింతకుంటపల్లి సర్పంచ్ పోచమోని రమేష్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పార్టీ ఇన్‌చార్జి గా ఐ- కమాండ్ (పార్టీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ) ఆదేశాల మేరకు కారు గుర్తుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టిన రమేష్ యాదవ్, పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు, యువకులకు వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పును వివరించి, అనిత రఘునాథ్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బి ఆర్ ఎస్ విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని ఉద్ధృతం చేశారు.

## జోరుగా హుషారుగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం

ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న షాద్నగర్

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి



లోకల్ గైడ్ కేశంపేట:మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్నగర్ లోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాజియా బేగం సర్వర్ పాషా ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి విశాల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నుస్రత్, అలియా సుల్తానా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

## మిర్యాలగూడ పట్టణ ఓటరు మహాశయులకు నమస్సులు.



మిర్యాలగూడ ఫిబ్రవరి 8( లోకల్ గైడ్ తెలంగాణ )నేను మీ నల్లమోతు సిద్దార్థ....ఇందుమూలంగా తమరికి సవినయంగా విన్నవించుకొనునది ఏమనగా ఈనెల 11న పట్టణంలోని 48 వార్డులకు సంబంధించి మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్ మహాశయులులారా ఒక్కసారి ఓటు నమోదు చేసే ముందు ఆలోచించండి.... బీఆర్ఎస్ హయాంలో 10 ఏండ్లలో జరిగిన అభివృద్ధి గురించి, పకడ్బందీగా అమలైన ప్రజా సంక్షేమ పథకాల గురించి ఒక్కసారి బేరీజు వేసుకోండి...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏమైనా అభివృద్ధి జరిగిందా ఆలోచించండి...రెండేండ్ల లో పట్టణ ప్రగతిని అధికార కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించింది....పట్టణ ప్రగతి ఎక్కడికక్కడ నిలిచిపోయింది....మిర్యాలగూడ పట్టణ ప్రగతి పునరుద్ధరణ జరగాలంటే పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలి....రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే...2028లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ నగారా మోగించనుంది బీఆర్ఎస్ పార్టీనే... రేవంత్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే మళ్ళీ కోరుకుంటున్నారు...మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పదేండ్ల పాలనలో మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ పట్టణ ప్రగతి ఎక్కడికక్కడే నిలిచిపోయింది. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్న పట్టణ ప్రజలకు ధన్యవాదాలు... ఏ వార్డుకు వెళ్ళినా బీఆర్ఎస్, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదిస్తున్న ఓటర్లకు కృతజ్ఞతలు...11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ఓటర్లంతా కారు గుర్తుకు ఓటేయాల్సిందిగా మనవి...మనమంతా సమిష్టిగా బీఆర్ఎస్ సత్తా చాటుదాం....పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేద్దాం....కారు గుర్తుకే మన ఓటు....జై తెలంగాణ

## 09.02.2026 న ఉదయం 09:00 గం నుండి 12:00 వరకు

( లోకల్ గైడ్ తెలంగాణ )33/11 కేవీ గుర్రాల పాడు సబ్స్టేషన్ నందుగల 11కేవీ వెంకటగిరి లైటింగ్ ఫీడర్ లో మయింటెన్స్ కలదు, కావున చిన్న వెంకటగిరి, ఎస్ ఆర్ నగర్, మహాలక్ష్మి టౌన్షిప్,వెంకటగిరి క్రాస్ రోడ్ , గుడిమళ్ళ,పెద్ద వెంకటగిరి ఇందిరమ్మ కాలనీ 1&2,కోటనారాయణ పురం గ్రామపంచాయతీ,పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది ,కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరుతున్నాము.జై.ప్రభాకర్ రావ్,ఏ ఇ/ఎదులాపురం.

## గురవమ్మ తల్లీకీ జలధారణకు నాంది - పర్స కుటుంబం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 8 : సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలో వేలిసిన శ్రీ గురవమ్మ తల్లీ విగ్రహానికి గ్రామ ప్రజలు ఏటా గురవమ్మ జాతర కార్యక్రమం అనంతరం తల్లీకి గ్రామ ముదిరాజ్ బిడ్డలు జలబిందెల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కాలక్రమేణా నీళ్లు తోడే బావి పూడికతో నిండిపోవటం జరిగింది. ఈ విషయాన్నీ గ్రామ ప్రజలు పర్స కుటుంబానికి విన్నవించగా వెంటనే స్పందించి గురవమ్మ తల్లీ గుడికీ పర్స వారి కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రులు పర్స సూర్యప్రకాష్, ఛాయదేవి గార్ల జ్ఞాపకార్థం గా బోర్న్ వేయించడం జరిగింది. తద్వారా తల్లీ గురవమ్మ జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి తదితర కార్యక్రమాలకు భక్తులకు నీటి వసతి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందాని ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ పర్స కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో పర్స కుటుంబ సభ్యులు రాధ కృష్ణ, హేమచంద్రరావు, ప్రకాష్ దత్తు (సాయి ), శేషగిరిరావు, రాఘవేంద్రరావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు, బానోత్ వీరభద్రం, సముద్రాల వీరన్న, గ్రామస్తులు పూలకాని సత్తి రెడ్డి, అప్పారావు, అజ్మీర తవురియా, ముక్క సితారములు, బుగ్గ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి

సమాజసేవలో పాల్గొనేందుకు యువత ముందుకు రావాలి

ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10/10 గ్రేడ్ సాధించిన ప్రతి విద్యార్థికి. రూ.2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం అందజేస్తాం

లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ : హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్






మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ తెలంగాణ)విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. తాను నిర్వర్తిస్తున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని యువత, తన మిత్రబృందం సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఊర్మిళ రాణి పాత్రో అభ్యర్థన మేరకు, ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ తో కలిసి ఆయన నిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు ఆసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా మోడల్ ప్రశ్న పత్రాలను పునఃశ్చరణ చేసుకోవాలని కోరారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని విద్యార్థులంతా ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ ఏడాది ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10/10 గ్రేడ్ సాధించిన ప్రతి లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థికి తమ సంస్థ ద్వారా రూ.2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం చొప్పున అందజేయనున్నట్టు హమీద్ షేక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలి

మాట తప్పిన కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి

11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి

ఓటు కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి

వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న నల్లమోతు సిద్దార్థ



మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్, తెలంగాణ )కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పిలుపునిచ్చారు. ఓటు కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డులను చూపించి నిలదీసి అడగాలని అన్నారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మాట తప్పిన కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలని కోరారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 1, 4, 13,14, 20 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి చైతన్యపరచాలని సూచించారు. మిర్యాలగూడ నియోజకవర్గం శరవేగంతో అభివృద్ధి చెందాలంటే కారు గుర్తు గెలవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ పాటుపడిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టి నాణ్యమైన విద్యను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. ఇమామ్ లకు, మౌజంలకు నెలనెలా గౌరవ వేతనం ఇచ్చి ఆదుకున్నది కేసీఆర్. పేద ముస్లింలు పండుగ జరుపుకోవాలని రంజాన్ తోఫా ఇస్తే.. రేవంత్ రెడ్డి దాన్ని బంద్ పెట్టాడు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్ ను రూ. 2000 చేసింది కేసీఆర్. కాంగ్రెస్ వాళ్లు వచ్చి రూ.4000 ఇస్తామన్నారు.. ఇచ్చారా? 25 నెలల్లో ఒక్కో అవ్వకు, తాతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 50,000 బాకీ పడింది. ఆ బాకీ తీర్చాకే ఓట్లు అడగాలి. మహిళలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారు.కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కావని ప్రజలతో చెబుతున్నారు. ఇవేమైనా మీ అబ్బ జాగీరా? ఓటేస్తేనే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తామని బ్లాక్మెయిల్ చేయడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచన. మున్సిపాలిటీలకు నిధులు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుండి జనాభా ప్రాతిపదికన నేరుగా వస్తాయి. అవి ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండవు.కేసీఆర్ ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి 12 గంటలే ఇస్తున్నాడు.రైతులను మళ్ళీ యూరియా బస్తాల కోసం క్యూ లైన్లలో నిలబెట్టిన ఘనత రేవంత్ రెడ్డిది. ఫిబ్రవరి వచ్చినా యాసంగి రైతుబంధు పడలేదు. ఇప్పటికే రెండు రైతుబంధులను ఎగ్గొట్టి రైతుల నోట్లో మట్టికొట్టారు.రేవంత్ రెడ్డికి పాలన చేతకాదు కానీ బూతులు మాత్రం బాగా వచ్చు. అదే రైతుబంధు వేస్తే రూ.15,000 వస్తాయి.. రైతుల కడుపు నిండుతుంది. రేవంత్ రెడ్డి బూతులు మానేసి పాలన మీద దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ వచ్చాక అన్నీ బంద్ అయ్యాయి. కేసీఆర్ కిట్ బంద్, దళిత బంధు బంద్, బీసీ బంధు బంద్, గొర్రెల పంపిణీ బంద్ అయ్యాయి.మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తు అభ్యర్థులను గెలిపించండి. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిని మళ్ళీ పరుగులెత్తిద్దాం. పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేద్దామని నల్లమోతు సిద్ధార్థ అన్నారు.

## వైరా పుర పోరులో టోనీ ప్రచార జోరు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 8 : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా మున్సిపల్ కేంద్రంలో జరిగే పురపాలక సంఘం ఎలక్షన్స్ ప్రచార జోరు రసవత్తరంగా మారానున్నాయి. ప్రచార కార్యక్రమం దెగ్గర పందుతున్న క్రమంలో స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను, సౌలభ్యలను ప్రజలకు తెలియపర్చడం కొరకు ఎమ్మెల్యే తన ముఖ్య అనుచరులైన నియోజకవర్గ, మండలాల వారీగా సర్పంచ్ లను మునిస్పాల్ ఎన్నికల ప్రచార జోరుల్లో పాల్గొనగవించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా కారేపల్లి సర్పంచ్ యంగ్ అండ్ డైనమిక్ యువ నాయకుడు మేదరి వీరప్రతాప్ (టోనీ ) ప్రచారంలో పాల్గొనడం జరిగింది. కారేపల్లి సర్పంచ్ టోనీ ఎమ్మెల్యే ఆదేశనుశరం కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులతో వైరా ప్రచార జోరులో అభ్యర్థుల గెలుపు కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను విశ్రుతంగా ప్రజకు కారేపల్లి సర్పంచ్ టోనీ తన సహచరలతో చక్కగా ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ఉదయం నుండి రాత్రి వేళ్ళ వరకు ప్రచారం లో ముమ్మరంగా పాల్గొనడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమం లో టోనీ వెంట టి డి పి మండల కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గోని ప్రచారాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమం లో కారేపల్లి గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అదేర్ల రాములు, షేక్. తాజుద్దీన్, తదితరులు పాల్గోని ప్రచారాన్ని అభ్యర్థి గెలుపే నందిగా విజయపదం వైపు ముందుకు నడవా సాగినారు.

## తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్, సిపిఐ కలిసి పని చేద్దాం.

మామిడాల యశస్విని రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు.



తొర్రూర్(లోకల్ గైడ్)తొర్రూరు పట్టణం దినదిన అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో మౌలిక వసతుల ఏర్పాటులో తీవ్రంగా వెనుకబడి ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే యశస్వి రెడ్డి అన్నారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా పనిచేసిన గాని తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం ఏమాత్రం పాటుపడలేదని రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిన తర్వాత రావలసిన ప్రభుత్వ కార్యాలయాలు రాకపోగా ఇక్కడ నుంచి నీటిపారుదల శాఖ ఆఫీసు ఆర్ అండ్ బి డి ఆఫీసు తదితర ఆఫీసులు తరలి వెళ్లాయని అన్నారు. తొర్రూరు పట్టణాన్ని జిల్లా మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి తొర్రూర్ పట్టణాన్ని దత్తత తీసుకోవడం వల్ల పట్టణ అభివృద్ధి సత్వరంగా అభివృద్ధి చెందుతుందని చెబుతూ ఈ పట్టణ అభివృద్ధికి స్థానిక సిపిఐ పార్టీ సీనులు కూడా కలిసి రావడం అభినందనీయమని అన్నారు.గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళని అర్హులైన పేదవాళ్ళకి ఎన్నికల కోడ్ పోయిన తర్వాత వెంటనే పంచుతామని అదేవిధంగా విశ్రాంతర ఉద్యోగస్తులకు ఇబ్బంది లేకుండా ఏ టి ఓ ఆఫీసును ఏర్పాటు చేస్తామని అలాగే ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర సమస్యగా ఉన్నటువంటి ఫైర్ స్టేషన్ ని కూడా ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా ఈ తొర్రూరు పట్టణ ప్రాంత ప్రజలు మరియు మండల ప్రజలు మరియు పక్క మండలాల ప్రజలకు అణువుగా తొర్రూర్ లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతేకాకుండా నిత్యం శ్రమ చేస్తూ పని చేస్తున్న హమాలీ సోదరులకు విశ్రాంతి భవనాన్ని కచ్చితంగా నిర్మించి వాళ్ళకి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అట్లాగే ఇందిరమ్మ ఇళ్ళను కూడా ఈ ఏప్రిల్ నుంచి అర్హులైన వాళ్ళకి ఇస్తామని తొర్రూర్ పట్టణానికి అదనంగా 15 ఇల్లు మంజూరికి ఆ శాఖ మాత్యులు అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని దాని ద్వారా నిరుపేదల కల సహకారం అవుతుందని చెప్పారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్న సిపిఐ పార్టీ కార్యకర్తలకు ఇబ్బంది కలకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు,ఐదు, ఆరు,వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తోనం శ్రవణ్,చాపల బాబు రెడ్డి, పెదగాని సోమయ్య, లు కూడా పాల్గొన్నారు.సిపిఐ పార్టీ రాష్ట్ర నేత తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్,తొర్రూర్ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణం, మరియు పట్టణ కార్యదర్శి ముదరబోయిన వెంకన్న, బండ కార్మిక సంఘ నాయకులు మంగళపల్లి మల్లయ్య,అదేవిధంగా రోడ్డు మీద అమాలిన నాయకులు వీరన్న,సివిల్ సప్లై నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 8వార్డు అభ్యర్థిని చాకలి శ్రీలత ను దీవించండి

– బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఓటు వేసి ఆశీర్వదించండి





లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి 8వ వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. స్వతంత్ర అభ్యర్థిగా చాకలి శ్రీలత బరిలో ఉన్న తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల ఆశీస్సులు కోరుతూ ఆమె ముందుకు సాగుతున్నారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ తమ బ్యాట్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చాకలి శ్రీలత అభ్యర్థిస్తున్నారు.వార్డు ప్రజలతో ఉన్న పాత పరిచయాలు, ఆయన అనుచరుల స్నేహపూర్వక సంబంధాలు ప్రచారానికి ప్లస్ పాయింట్‌గా మారాయి. వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పార్టీ రాజకీయాలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత వ్యక్తిత్వం మరియు సేవా దృక్పథాన్ని చూసి తమ ఓటు చాకలి శ్రీలత కె ఓటు వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, మద్గుల్ చిట్టెంపల్లి ఎనిమిదవ వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అభ్యర్థి దంపతులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనను చూసి,తమ విజయం పై వారు ధీమా వ్యక్తంచేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ :నర్సంపేట అంటేనే పోరాటల గడ్డ ఉద్యమాల అడ్డా.ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామిలే.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్.11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అవినీతి లేని విధానం- బాధ్యత గల పాలన, బిజెపితోనే సాధ్యం..

ధర్మం పక్షాన నిలుద్దాం...బిజెపికే ఓటేసి గెలిపిద్దాం... రావు పద్మ.

వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్... వెల్లడి.



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా నర్సంపేటమున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా నర్సంపేట పరిధిలోని 1 ,4,10,16,19,30 వార్డ్ లలో బిజెపి అభ్యర్థులు దొంతరబోయిన స్రవంతి, బానోతు వీరన్న, తల్లూరి వసంత కుమారి, బనోత్ రాజేందర్, కోమండ్ల సప్తగిరి, కునమల్ల పృథ్వీరాజ్, గెలుపే లక్ష్యంగా ఇంటింటికి విస్తృత ప్రచారం చేసిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.పాయాల లేమితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్, గత రెండేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ అభివృద్ధి కంటే దోచుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు.అభివృద్ధి, అవినీతి రహిత పాలన, నిజమైన మార్పు కోసం ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి అని మాట్లాడారు.బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని గంట రవికుమార్ ప్రజలకు తెలియజేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్నికల ప్రబారి రావు పద్మ, జిల్లా కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎన్నికల కో-కన్వీనర్ కంభంపాటి పుల్లారావు, జిల్లా పదాధికారులు, ఎన్నికల జోనల్ ఇన్చార్జిలు, ప్రభారీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు .



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 8, (లోకల్ గైడ్): ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పుస్తకాలు నర్సింగ్ రావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ రాజేంద్రనగర్ కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అలాగే వ్యవసాయ సంస్కరణలనల్ల చట్టాలను, విద్యుత్తు చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ చట్టలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అఖిలభారత కార్మిక సంఘాలు, వ్యవసాయ రైతు సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా ఆర్థిక, శ్రమ దోపిడీకి పాల్పడుతున్న పరిశ్రమ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్, జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్, మండల పార్టీ సహాయ కార్యదర్శి జె విజయానంద్ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు జి సత్యం, సదానంద గౌడ్, సలీం సాబీర్, రామచందర్, మునేశ్వరి, ఊర్మిళ, జ్యోతి, బుజ్జి, గంగారం, హుస్సేన్ భాయ్, ఆంజనేయులు, కొండయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కుందేల్ కుంట తండా, పోతురాజ్ గడ్డ తండా మరియు నేరేళ్ల చెరువు గ్రామంలో వైద్య శిబిరాలు




( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం కుండెల్‌కుంట, పోతురాజుగడ్డ తాండా, నెరెల్ల చెరువు ప్రాథమిక పాఠశాలలు మరియు బుర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో నిలోఫర్ చిల్డ్రన్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. విజయ్ కుమార్ , పాట్స్ సెక్రటరీ డా. ఎన్.ఎల్. శ్రీధర్ , డా. బ్లెస్సీ థాన్యా, డా. చందనా గారు, డా. అనిరుద్ధ , డా. సుష్మీత్ (జనరల్ & ల్యాపరోస్కోపిక్ సర్జన్), డా. గీతా సౌమ్య (పిడియాట్రీషియన్), సేవా భారతి హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. హేమంత్ , బుర్గుల మెడికల్ ఆఫీసర్ రాఘవేంద్ర పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.కుండెల్‌కుంట సర్పంచ్ మేఘావత్ లక్ష్మి లక్ష్మణ్ , పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్య , అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు సీనియర్ కోఆర్డినేటర్ ద్యాగ శంకర్ అభినందనలు తెలియజేస్తూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించి కిట్లు పంపిణీ చేశారు. అలాగే విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీశ్ , సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ తో పాటు ప్రగతి , శ్రుతి , లావణ్య , కార్తిక్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కార్యకర్తల అసోసియేషన్ అవగాహన సదస్సు...

రాజ్యాంగ నిబద్ధతతో మంచి నాయకులనుఎన్నుకోవాలి..తెలంగాణ ఆర్.టి.ఐ & మానవ హక్కుల కార్యకర్తలఅసోసియేషన్,



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 08 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్, పరిశ్రమలు తదితర సంస్థలను మూసివేసి, కార్మికులు, ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించిన స్టేట్ ఎలక్షన్ కమిషన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.అలాగే, ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకుని, ప్రజాస్వామ్యంపై,రాజ్యాంగంపై నిబద్ధతతో,ప్రజా సమస్యలపై స్పందించే మంచి నాయకులను ఎన్నుకోవాలని అవగాహన కల్పించే పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ టీ ఐ & హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ తెలంగాణ తరఫున ప్రజలకు మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలోతెలంగాణ చైర్మన్ అజయ్ కుమార్, ప్రెసిడెంట్ ధారా మౌనిక , జనరల్ సెక్రటరీ వెంకట్ నర్సింహారెడ్డి,ఆర్ టీ ఐ & హ్యూమన్ రైట్స్ హెడ్ పోచయ్య,లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఇటు విద్యలో.... క్రీడారంగంలో సత్తా చాటుతున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల

ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల

చదరంగం టోర్నమెంట్ నిర్వహణ

ప్రతిభ చాటిన విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రధానం

క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం

ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి

ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మనోహర్

విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి.

చదరంగం మాస్టర్ వాన రాసి జగన్ సూచన



( లోకల్ గైడ్ షాద్ నగర్)విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి , మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు.ప్రిన్సిపాల్ సునీతఅధ్యక్షతన వహించారు.మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్8 నుంచి అండర్16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ...పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు. చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు, మేధాశక్తి పెంపొందుతుందని, విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడారంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిలిస్తే పలికే....తెలిస్తే వచ్చే అలేఖ్య తిరుమల్ ను ఆశీర్వదించండి



వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 8 (లోకల్ (గ్రేడ్) నిస్వార్థ సేవకుడు, నిత్యం అందుబాటులో ఉండే తిరుమల్ ను ఆశీర్వదించి గెలిపించండి వార్డు అభివృద్ధి చెందుతుంది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి 33వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఉంగ్లం అలేఖ్య తిరుమల్ తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి అందుబాటులో ఉండి పరిష్కరించే ఉంగ్లం.అలేఖ్య తిరుమల్ ను గెలిపించాలని రావుల కోరారు. రెండు సార్లు కౌన్సిలర్ గా గెలిచి 33వ వార్డు అభివృద్ధి చేశారని స్వార్థం కోసం,అధికారం కోసం మాయమాటలు చెప్పే నాయకులను నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని అన్నారు. అలేఖ్య తిరుమల్ ను గెలిపిస్తే నిరంజన్ రెడ్డి నేను అండగా ఉండి అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# కారు గుర్తుకు ఓటేసి కౌన్సిలర్‌గా గెలిపించండి

షాద్‌నగర్ మున్సిపాలిటీ 4వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి వాణి పాండురంగారెడ్డి..



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణం మున్సిపాలిటీ 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి వాణి పాండురంగారెడ్డి గారిని కారు గుర్తుకు ఓటేసి కౌన్సిలర్‌గా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలను కోరారు.బీఆర్ఎస్ పాలనలో మాటలు కాదుడ కనిపించిన అభివృద్ధి పనులే సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ప్రజల మౌలిక అవసరాలైనతాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వార్డు అభివృద్ధి నిధుల సద్వినియోగం వంటి అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టమైన మార్పు తీసుకొచ్చిందని తెలిపారు.ఇతర పార్టీలు ఎన్నికల సమయానికే ప్రజలను గుర్తు చేసుకుంటాయని,బీఆర్ఎస్ మాత్రం ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు.షాద్‌నగర్ పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే,తెలంగాణ ఆత్మగౌరవం నిలవాలంటేమున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకే ఓటు అభివృద్ధికే ఓటు తెలంగాణ పార్టీకి ఓటుఅని వారు విజ్ఞప్తి చేశారు.

# 14 వ వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా- శారద బ్రహ్మం



వనపర్తి టౌన్, ఫిబ్రవరి 08( లోకల్ గ్రేడ్):వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శారద బ్రహ్మం శనివారం దామోదర తోట, శంకర్ గంజ్, సత్యసాయి గుడి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాల నడుమ మద్దతుదారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.దామోదర తోట కాలనీవాసులు ఆమెను ఆప్యాయంగా పలకరించి కాలనీలో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, రహదారుల దుస్థితి వంటి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన శారద బ్రహ్మం ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, గత ఐదు సంవత్సరాల కాలంలో తన భర్త బ్రహ్మం బ్రహ్మచారి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ కొన్ని పనులు మిగిలిపోయాయని తెలిపారు. ఈసారి తాను కౌన్సిలర్‌గా ఎన్నికైతే మిగిలిన పనులను పూర్తి చేసి 14వ వార్డు ప్రజల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఎన్ని కష్టాలొచ్చినా వెనకడుగు వేయలేదని, వనపర్తి పట్టణ అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొంటూ, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తనను ఆదరించాలని కోరారు.ఈ సందర్భంగా 14వ వార్డు ప్రజలు ఫిబ్రవరి 11వ తారీకు జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి శారద బ్రహ్మన్ని ఘన విజయం సాధింపజేయాలని విజ్ఞప్తి చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన సమతా కుంభ ఉత్సవాలు





శంషాబాద్,; ఫిబ్రవరి 8: ( లోకల్ గైడ్);సమతాకుంభ్2026 బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ముచ్చింతల్ శ్రీరామనగరంలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో చివరి ప్రధాన ఘట్టంగా నిర్వహించిన రథోత్సవం అనంతరం చక్రస్నానం కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ



త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ, మానవ దేహం ఒక రథంలాంటిదని, ఆ రథంలో ఆ దేవదేవుడు నివసిస్తున్నాడని చాటి చెప్పే మహోత్సవమే రథోత్సవమని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు రథచక్రాల్లాంటివని, వాటిని సమతతో నడిపించేదే జీవన ప్రయాణమని భక్తులకు సందేశమిచ్చారు.రథోత్సవంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన చక్రస్నానంలో చిన్న జీయర్ స్వామి స్వయంగా పాల్గొని శ్రీరామచంద్రుల వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం కోనేరులో పెరుమాళ్లతో సహా ప్రవేశం చేసి చక్రస్నానం ఉత్సవానికి శుభాంతం పలికారు.

# 26 వ వార్డు లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, స్వామి గౌడ్



వనపర్తి ఫిబ్రవరి 8 (లోకల్ గ్రేడ్) వనపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారం సర్వం ఊపందుకుంది. ఇందులో భాగంగా ఆదివారం టీచర్స్ కాలనీలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి సూగూరు శ్రీనివాసులు విజయమే లక్ష్యంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టీచర్స్ కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధి కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఇతర పార్టీల నాయకుల మాటలు విని మోసపోవద్దని అన్నారు. కారు గుర్తుకే ఓటు వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో టీచర్స్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ ప్రచారంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మద్దగురు చిట్టంపల్లి 7,8 వ వార్డులను

ఆదరించి గెలిపిస్తే వార్డులను

అభివృద్ధి చేసి చూపిస్తా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



(లోకల్ గైడ్ వికారాబాద్:వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చాకలి మల్లయ్య ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. వార్డులల్లో నెలకొన్న సమస్యలపై క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ లో సబండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 8వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గడపగడప ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాకలి మల్లయ్య మాట్లాడుతూ... ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల కోసం పురోగతియే లక్ష్యంగా.. పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని. కాంగ్రెస్ పార్టీ తోనే సభండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి టేకుల బీడు తండాకు నాలుగు కిలోమీటర్ల బీట్ రోడ్డు వేయడం జరిగింది.ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు వేయడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క సిసి రోడ్ కూడా నిర్మించలేదు అండర్ డ్రైనేజీ కూడా నిర్మించలేదు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వికారాబాద్ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎనిమిదో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేస్తామని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జననిరాజనం పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాకలి మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఎనిమిదవ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వికారాబాద్ మాజీ జెడ్పిటిసి మైపాల్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి సయ్యద్ జాఫర్, మర్పల్లి మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి సాయన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ రాములు, డి నరసింహులు , సిహెచ్ రవి, పాషా, రాకేష్,నర్సింలు, భీమయ్య, మేడిపల్లి నరసింహులు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్- కార్మికుల మెడకు ఉరితాళ్ళు కార్మికోద్యమానికి ముక్కుతాడు వేయడానికి లేబర్ కోడ్స్.

రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 8,(లోకల్ గైడ్ ):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరి తాళ్ళాల మారాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ లోని హాసన్ నగర్ లో ఈనెల 12న చేపట్టే దేశవ్యాప్త కార్మిక సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. భారతదేశంలోని నేడు ఉత్పత్తి చేసుకోండి లాభాలు చేసుకోండి అని మన దేశ పెట్టుబడుదారులు కోరగా, నాడు పీవీ నుండి మోడీ వరకు ఎగుమతులు చేసుకోండి లాభాలు కోసుకోండి అని కోరుతున్నారన్నారు. కీలకమైన సేవారంగం ఎగుమతులు సైతం 2024 22 కంటే 2022 డిసెంబర్ నాటిక దిగజారాయి దాని ఫలితమే ఐటీ సెక్టార్ రిటైన్మెంట్లు అని తెలిపారు. ఈ సంక్షోభ దశలో తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే కార్మికులపై దాడు ఒకటే పెట్టుబడిదారుల ముందున్న ఏకైక మార్గమని భావించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని విమర్శించారు. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు. ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటిత మయ్యాయన్నారు పోరాడి కొన్ని చట్టాలు సాధించుకున్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948) ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చిందన్నారు. మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల ఫలాలు మన దేశ కార్మిక చట్టాలు. స్వతంత్ర భారతావనిలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ ఆ పోరాట ఫలితాలే ప్రభుత్వాల బిక్ష కాదని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ లేబర్ కోర్సు ప్రధాన ఉద్దేశం దేశంలో కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడం ద్వారా పెట్టుబడిదారుల దోపిడీకి అటంకాలు లేకుండా చేయడమేనన్నారు. ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను అరంఘర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున చేపట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ షఫీ, వెంకటేష్, శేఖర్, వై విజయ్ కుమార్, సిహెచ్ రవి, ఎన్ కృష్ణ, సిహెచ్ నరసింహ, టి బుచ్చయ్య, జే పద్మమ్మ, సత్యమ్మ, శకుంతల, సుశీల, అనిత, రాములమ్మ, రేణుక, యాదమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం

13వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బొడ్డుపల్లి పరుశురాం ఇంటింటి ప్రచారం



వనపర్తి ఫిబ్రవరి 8 (లోకల్ గ్రేడ్) అధికార కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధి సాధిద్దామని వనపర్తి మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డుపల్లి పరశురాం అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలనీలో పర్యటిస్తూ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు.కార్యకర్తలు, నాయకులు అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం చేపట్టారు.నిత్యం ప్రజల మధ్యలోనే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని,ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి పని చేస్తానని హామీ ఇచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బొడ్డుపల్లి పరుశురాం ఓటర్లను అభ్యర్థించారు.

# వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్, తెలంగాణ ) మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 38వ వార్డ్ వినోభా నగర్‌లి లో పాల్గొన్న శాసనసభ్యులుబత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలసి వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో పేదలకు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వాంగా పేద ప్రజలకు అండగా నిలబడుతుంది అని అన్నారు.రానున్న మూడు సంవత్సరాలలో ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుంది అని అన్నారు..అభివృద్ధికి ఓటు వేయండి వినోభా నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడిరెక్క భవాని ఇంద్ర కుమార్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

# వైరా పుర పోరులో కారేపల్లి కాంగ్రెస్ శ్రేణుల జోరు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 8 : వైరా మునిస్పల్ ఎలక్షన్స్ జోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుటం కొరకు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం, వైరా 12 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెట్టపల్లి కృష్ణవేణి గెలుపును ఆకాంక్షిస్తూ కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారంలో దుసుకుపోవటం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చి, నెరవేర్చిన పథకాల గురించి వైరా ప్రజలకు వివరిస్తూ అభ్యర్థి కీ కేటాయించిన గుర్తును క్రమ సంఖ్యను ఓటరల్లకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఎమ్మెల్యే కు ఎటువంటి ఆపాకీర్తి రాకుండా వివిధ మండలాలనుండి ప్రజలు తరలివెల్లీ వైరా మునిస్పల్ వీధుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పేర్లు, గుర్తులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచార జోరుని కొనసాగించడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ అధ్యక్షుడు గుగులోత్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షర్టు వీరభద్రం, గుగులోత్ రమేష్, నేర్ల వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మరో 10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు.

నల్లగొండను మహానగరంగా తీర్చిదిద్దుతా.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించాలి

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులను డివిజన్లో మంత్రి రోడ్ షో



నల్లగొండఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8.(లోకల్ గైడ్ ).రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజలకు పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం 34, 33, 32, 31, 24, 23, 44, 22, 45,45, 43 డివిజన్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా కాలనీలలో మంత్రి రోడ్ షో నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ



నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం కోసమే నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.మున్సిపాలిటీ నుంచి నల్గొండ కార్పొరేషన్ గా మారడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు .గత రెండేళ్లలో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు రూ.700 కోటతో బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు ముఖ్యంగా పట్టణంలోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను పూర్తి చేయడంతో పాటు 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు 34వ డివిజన్లో ఉన్న బక్కతాయి కుంటను సందర్శకులకు ఆహ్లాదం కలిగించే విధంగా అభివృద్ధి చేసేందుకు తగిన నిధులు వెచ్చిస్తానని తెలిపారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువస్తానని స్పష్టం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావులు చేసిన అవినీతిపై సొంత సొంత కూతురు ప్రశ్నిస్తున్న వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు .ప్రాజెక్టుల పేరుతో దోసుకున్నారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు ఈనెల 11న జరిగే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో పాటు అన్ని డివిజన్లో పార్టీ అభ్యర్థులను రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించాలని కోరారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే డివిజన్లో ఏ సమస్య ఉన్న పరిష్కారం అవుతుందని అన్నారు .ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే ఆయా ప్రాంతాలలో పేద ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ నిధులతో పాటు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే 8 కోట్ల రూపాయలతో ప్రకాశం బజార్లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి బొట్టుగూడ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అన్ని వసతులతో ఇలాంటి పాఠశాల దేశంలో కూడా ఎక్కడ లేదన్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ అవసరమొచ్చినా ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని స్పష్టం చేశారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, 34 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి,13 డివిజన్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, 33 వ డివిజన్ అభ్యర్థి రేగట్ట అండాలు లింగస్వామి, 31 డివిజన్ అభ్యర్థి కౌసర్, 24వ డివిజన్ అభ్యర్థి ఆతియా కౌసర్, 23వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ మహబూబ్ అలీ, 44వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ ఇర్ఫాన్ ఆమేద్, 22వ డివిజన్ అభ్యర్థి అమీనా ఫరీనా, 45వ డివిజన్ అభ్యర్థి అష్రఫ్ అలీ,46వ డివిజన్ అభ్యర్థి మహమూద్ అలీ, 43వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఎండి ఖలీల్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నాలుగో వార్డు అభ్యర్థి కట్టా సింధుజ ఇంటింటా ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట మున్సిపాలిటీలో లోకల్ గైడ్,జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ఉద్ధృతం చేసింది. ఈ క్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కట్ట సింధుజ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటింటా తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నాలుగో వార్డు పరిధిలోని కాలనీలు, గల్లీలు, వీధులను సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రతి ఇంట్లోకి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను ఆయన శ్రద్ధగా విన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి ,ఫిబ్రవరి 8 (లోకల్ గైడ్ )తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బుద్ధి ఐలమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు మనుమళ్లకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి ,ఆలేటి శ్రీశైలం ,శాప కనకయ్య పాల్గొన్నారు

## డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలి.

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 8. (లోకల్ గైడ్)32వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాలనీలలో నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే గుమ్మల మోహన్ రెడ్డికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి వస్తుంది.నల్లగొండను మహానగరంగా తీర్చిదిద్దుకోవడం కోసమే కార్పొరేషన్ గా చేసుకోవడం జరిగింది.నల్లగొండ మొదటి కార్పొరేషన్ మేయర్ , మహిళగా బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చరిత్రలో నిలుపుపోతుంది.ఎన్నికలలో ఆమెను రికార్డ్ స్థాయి మెజారిటీతో గెలిపించాలి.బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చైతన్య శ్రీనివాస్ రెడ్డి నిరంతరం ప్రజాసేవ పనిచేసే వ్యక్తులు,ఇక్కడి నుంచే మహిళా మేయర్ అభ్యర్థిగా బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కావడం ఈ డివిజన్ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు .ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపికి భారీ షాక్..

**బిజెపి సీనియర్ నాయకులు శ్రీ. శీలం తిరుపతి రెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరిక.**



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 8, ( లోకల్ గైడ్ ): బిజెపి నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఆదివారం మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి శ్రీ..పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన తిరుపతి రెడ్డి, అయన అనుచరులకు గులాబీ కండువా కప్పి మంత్రి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు నూకలు చెల్లాయని జోష్యం చెప్పారు. ఆయా పార్టీలు ప్రజల ఓట్ల కోసం అబద్ధాలు మోసపూరిత వాగ్దానాలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన ప్రజలకు చేసింది ఏమీ లేదని, కనీసం టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించలేని చేతకాన్ని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. ఇక కాంగ్రెస్, బిజెపిలు రెండు దొందు దొందేననిఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కే సుభాష్ రెడ్డి, పి ధర్మారెడ్డి, ఎస్ వెంకటేష్ ఎన్ రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గోమాస ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు చేపట్టిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా తన ప్రచార పర్వంలో ప్రత్యర్థుల కంటే వేగంగా దూసుకుపోతున్నారు.వార్డులోని ప్రతి గల్లీ,ప్రతి ఇంటి గడపను తడుతు ఆయన విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతు ఘన స్వాగతం పలికారు.బస్తీ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీరాజనాలు పడుతు ఆయనను ఆశీర్వదించారు.ప్రచారంలో భాగంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలువుతున్న 6గ్యారెంటీలు,మంచినీటి సరఫరా వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.తాను కౌన్సిలర్ గా ఎన్నికైన అనంతరం వార్డును అన్నివిధాల ఆదర్శంగా తీర్చిదిద్దుతానని,ముఖ్యంగా స్థానికంగా వార్డులో సంవత్సరాల తరబడి వేధిస్తున్న సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రజలకు వివరించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో వార్డుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి,సీసీ రోడ్లు,ఆధునిక డ్రైనేజీలు,విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలత,ఎమ్మెల్యే నిరంతరం ప్రజల ఆకాంక్షల మేరకు చేపడుతున్న అభివృద్ధి పనులే తనను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



షాబాద్ , ఫిబ్రవరి 8; (లోకల్ గైడ్);షాబాద్ మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవంలో భాగంగా మొదటిరోజు నాగదేవతా పతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం హోమం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా గొల్లపల్లి అంజిరెడ్డి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో మేధం మధనం సదాచారంతో కూడిన జీవన విధానాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అనంతరం తీర్థ ప్రసాదములు , అన్న ప్రసాద పంపిణీ జరిగినవి .

# నేడు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మెగా స్నాతకోత్సవం

**అంతర్జాతీయ వ్యవసాయ నిపుణులు ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్- ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య.**

రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 8, (లోకల్ గైడ్): నేడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం మెగా స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. మూడేళ్లు గా పెండింగ్ లో ఉన్న 56,57,58 స్నాతకోత్సవాలని ఒకే సారి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయం కులపతి విష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన పెద్ద ఎత్తున ఈ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జానయ్య వెల్లడించారు. అంతర్జాతీయ వ్యవసాయ రంగ నిపుణులు ప్రభు పింగళి ముఖ్య అతిధిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసం ఇవ్వనున్నారని తెలిపారు. ఈ మెగా స్నాతకోత్సవం లో 2,135 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి, 480 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి, 129 మంది పీ హెచ్ డీ లకు పట్టాలు ప్రధానం చేయనున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా 64 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కి, 26 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కి, ఆరుగురు పీ హెచ్ డీ అభ్యర్థుల కి బంగారు పతకాలు అందచేయనున్నట్లు జానయ్య ప్రకటించారు.

### ప్రభు పింగళి కి గౌరవ డాక్టరేట్...

ముఖ్య అతిధి గా హాజరు కానున్న ప్రభు పింగళి ప్రస్తుతం అమెరికా లోని కార్నెల్ యూనివర్సిటీ లోని ఇంటర్నే షనల్ డెవలప్ మెంట్ ఎ కనమిక్స్ విభాగం లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారని జానయ్య తెలిపారు. టాటా- కార్నెల్ ఇనిస్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రీషన్ వ్యవస్థాపక సంచాలకులు కూడా అయిన ప్రభు పింగళి గతం లో ఇక్రిసాట్ గవర్నింగ్ బోర్డ్ చైర్ గానూ, గేట్స్ ఫౌండేషన్ లోని అగ్రికల్చర్ డెవలెపమెంట్ విభాగానికి డిప్యూటీ డైరక్టర్ గానూ, యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సంచాలకులు గానూ, ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి సంస్థ లోనూ, ఇతర అనేక సంస్థల లోనూ ప్రభు పింగళి కీలక బాధ్యతలు నిర్వహించారని జానయ్య వివరించారు. ఈ మెగా స్నాతకోత్సవం లో ప్రభు పింగళి ని గౌరవ డాక్టరేట్ తో సత్కరించనున్నట్లు అల్దాస్ జానయ్య ప్రకటించారు.



## మున్సిపాలిటీ పరిధిలో గల 13,14,15 వార్డులలో ఘనంగా ప్రచారం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..వెల్లడి





జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో గల 14వ వార్డ్ అభ్యర్థి గుజ్జుల భవాని 15 వ వార్డ్ ఏపూరి శ్రీనివాస్ రెడ్డి 13వ వార్డ్ భూక్యా మత్రు రాథోడ్ వీరి గెలుపు కొరకై దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నా సంక్షేమ పథకాలను వివరించి మహేశ్వరం గ్రామ న్ని అభివృద్ధి పథం లో నడిపిస్తని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు చల్లా రగోత్తం రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేళాలో కూలిన స్వింగ్ రైడ్..



పోలీస్ అధికారి మృతి, 13 మందికి గాయాలు ంబఋఎఆ ఒఇఆఅస్త్ర రాఋజూజూవం। ఒక మేళాలో స్వింగ్ రైడ్ కూలింది. దానిపై ఉన్నవారిని రక్షించేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారి మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చండీగఢ్: ఒక మేళాలో స్వింగ్ రైడ్ కూలింది. దానిపై ఉన్నవారిని రక్షించేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారి మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వింగ్ రైడ్ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. (ంబఋఎఆ ఒఇఆఅస్త్ర రాఋజూజూవం) హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. సూరజ్‌కుండ్‌లో అంతర్జాతీయ క్రాఫ్ట్ ఫెస్టివల్ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో వినోదం కోసం పలు రైడ్స్, స్టాల్స్ ఏర్పాటు చేశారు.కాగా, శనివారం సాయంత్రం 6.15 గంటల సమయంలో 15 మంది వ్యక్తులు సునామీ స్వింగ్ ఎక్కారు. ఆ పెద్ద ఊయల వేగంగా రౌండ్స్ తిరిగింది. ఉన్నట్టుండి ఒకవైపు స్తంభం నుంచి ఆ స్వింగ్ ఊడిపోయింది. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ప్రసాద్, మరి కొందరు సహాయం చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో రెండో స్తంభం నుంచి కూడా స్వింగ్ ఊడింది. సహాయం చేస్తున్న వారిపై అది పడింది. తలకు గాయం కావడంతో పోలీస్ అధికారి జగదీష్ ప్రసాద్ మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు.మరోవైపు ఈ ప్రమాదం నేపథ్యంలో మేళాలో గందరగోళం చెలరేగింది. దీంతో సందర్శకులను ఆ ప్రాంగణం నుంచి ఖాళీ చేయించారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.హర్యానా సీఎం నయాబ్ సైనీ, ఆ రాష్ట్ర డీజీపీ అజయ్ సింఘాల్ మరణించిన పోలీస్ అధికారి జగదీష్ ప్రసాద్ కుటుంబానికి సంతాపం తెలిపారు.

# పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



(లోకల్ గైడ్):2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈనెల11న జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పిఓ,ఎపిఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో 800ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని,ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు.ఇతరులకు బదులుగా ఓటు వేయడం,ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని,పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు,మూత్రశాలలు, లైటింగ్,ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని,పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.11న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,ద 12రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని,అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి





జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08(లోకల్ గైడ్ న్యూస్):జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



## 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ వెంకటేష్ జోరుగా ఇంటింటి ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 8 మున్సిపాలిటీ కేంద్రంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న విజయ వెంకటేష్, ఆదివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇన్చార్జి కిషన్ రావు, కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తాం అవకాశం ఇవ్వండి.. ఇండిపెండెంట్ అభ్యర్థి వనజ నవీన్ జోరుగా ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 8దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11 వార్డ్ ను అన్ని విధాల తాము అభివృద్ధి చేస్తామని అందుకు తనకు ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి అరుణాచలం వనజ నవీన్ కోరారు. 11 వార్డు కౌన్సిలర్గా ఇండిపెండెంట్ నుంచి పోటీ చేస్తున్న వనజ నవీన్ ఆదివారము మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తదుపరి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలి.. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ..



దేవరకద్ర ఫిబ్రవరి ఈ నెల11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర మున్సిపాలిలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అలాగే అభ్యర్థుల గెలుపు కోసము కార్యకర్తలు నిరంతరంగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, కోరారు. ఆదివారం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని మీనిగొని పల్లి,గోపులాపురం, గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై ఇంటింటి ప్రచారం చేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ అందుకు నాయకులు కార్యకర్తలు అందరు కలిసి సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ తో సహా 12 వార్డులను కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీ లో అభివృద్ధి జరగాలంటే గెలిచే వరకే పట్టం కట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మీ ఇంటి బిడ్డగా వస్తున్న... ఆపదలో అండగా ఉండే వారిని ఎన్నుకోండి...



దేవరకద్ర ఫిబ్రవర్ దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3 వార్డులో ఆదివారం షబానా యాస్మిన్ సిరాజ్ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా షబానా యాస్మి న్ మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే వారి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వారి అనుచరులతో విష ప్రచారాలు చేయిస్తున్నారు. నా దేవరకద్ర ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ఎమ్మెల్యే ని వారి సొంత ఊరి ప్రజలే నమ్మడం లేదు. ఎమ్మెల్యే ఎలక్షన్ లో వారి సొంత ఊరిలో బిఆర్ఎస్ పార్టీకి ఆధిక్యం వచ్చింది. మొన్నటికి మొన్న సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇంటింటికి తిరిగిన ఊరి ప్రజలు చికోట్టి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ గెలిపించారు. సొంత ఊరిలో ప్రజలే మిమ్మల్ని నమ్మలేదు మీరు మీ అనుచరులతో విష ప్రచారం చేయిస్తే నా దేవరకద్ర ప్రజలు నమ్ముతారు అని ఎలా అనుకున్నావ్. శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారి మీద ప్రమాణం చేసి బాండు పేపర్ రాసి హామీలు నెరవేర్చకుండా ఆ స్వామినే మోసం చేసినా నీకు ప్రజలు బుద్ధి చెప్తారు. దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, భూత్పూర్, కొత్తకోట మూడు మున్సిపాలిటీ లు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీ ఇంటి బిడ్డగా వస్తున్న.. నన్ను ఆశీర్వదించండి..

### 6 వార్డ్ అభ్యర్థి కాటం అనిత..



దేవరకద్ర మీ ఇంటి బిడ్డగా వస్తున్న అందుకు నన్ను ప్రజలు ఆశీర్వదించాలని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను కౌన్సిలర్గా గెలిపించాలని 6 వార్డుగ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాటం అనిత కోరారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 6 వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే వారి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వారి అనుచరులతో విష ప్రచారాలు చేయిస్తున్నారు. నా దేవరకద్ర ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ఎమ్మెల్యే ని వారి సొంత ఊరి ప్రజలే నమ్మడం లేదు. ఎమ్మెల్యే ఎన్నికల్లో లో వారి సొంత ఊరిలో బిఆర్ఎస్ పార్టీకి ఆధిక్యం వచ్చింది. మొన్నటికి మొన్న సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇంటింటికి తిరిగిన ఊరి ప్రజలు చికోట్టి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ గెలిపించారు. సొంత ఊరిలో ప్రజలే మిమ్మల్ని నమ్మలేదు మీరు మీ అనుచరులతో విష ప్రచారం చేయిస్తే నా దేవరకద్ర ప్రజలు నమ్ముతారు అని ఎలా అనుకున్నావ్. శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారి మీద ప్రమాణం చేసి బాండు పేపర్ రాసి హామీలు నెరవేర్చకుండా ఆ స్వామినే మోసం చేసినా నీకు ప్రజలు బుద్ధి చెప్తారు. దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, భూత్పూర్, కొత్తకోట మూడు మున్సిపాలిటీ లు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది అని ధీమా వ్యక్తం ఆమె చేశారు..ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫేక్ బిల్లులు, నకిలీ ఎంబీ రికార్డులు సృష్టిస్తే వెలుగులోకి తెస్తాను అవసరమైతే జిల్లా ఎస్పీ కార్యాలయాలలో కెసు పెడతాను అని రత్నం తిరుపతి హెచ్చరిక

### తాటి నగర్ గ్రామపంచాయతీలో వచ్చిన నిధుల ఖర్చులో ప్రజాస్వామ్య పద్ధతిని పాటించాలి

కౌటల ఫిబ్రవరి 08 :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం టాటి నగర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి నిధుల పేరుతో ఎవరైనా దోపిడీకి పాలు పడితే ఇక చరమగీతం పాడుతామని టాటి నగర్ గ్రామానికి చెందిన రత్నం తిరుపతి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయి ప్రజల రక్తమని, ఆ డబ్బును దోచుకునే అధికారులను ఎక్కడ ఉన్నా వదిలిపెట్టబోమని ఆయన ఉగ్ర స్వరంతో ప్రకటించారు.టాటి నగర్ గ్రామంలో జరిగిన ప్రజా సమావేశంలో రత్నం తిరుపతి మాట్లాడుతూ, గ్రామపంచాయతీకి వచ్చే నిధులు అధికారుల జేబులు నింపేందుకు కాదని, గ్రామాభివృద్ధికే ఖర్చు కావాలని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీలో ఏ చిన్న పని మొదలుపెట్టాలన్నా ముందుగా గ్రామసభలు, ప్రజల సమావేశాలు నిర్వహించి, గ్రామస్తుల సమక్షంలో తీర్మానాలు రాసి ఆమోదం పొందిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని పాటించని అధికారులపై తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు తెలియకుండా, గ్రామసభల అనుమతి లేకుండా నిధులు ఖర్చు చేయడం నేరమని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేయడమేనని రత్నం తిరుపతి మండిపడ్డారు. "అభివృద్ధి పేరుతో దోచుకుంటే చూస్తూ ఊరుకోం చట్టం చేతిలోకి తీసుకునే పరిస్థితి తీసుకురావద్దు" అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.టాటి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో కొందరు అధికారులు కావాలనే ఫేక్ బిల్లులు తయారు చేసి, చెక్కులు లేపుతూ, నకిలీ ఎంబీ (మెజర్మెంట్ బుక్) రికార్డులు



సృష్టిస్తూ కొన్ని లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు రత్నం తిరుపతి చేశారు. పనులు జరగకపోయినా జరిగినట్టు కాగితాలపై చూపిస్తూ ప్రజల డబ్బును స్వాహా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలపై నోరు మూసుకుని కూర్చోబోమని, పూర్తి ఆధారాలతో సహా ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తామని రత్నం తిరుపతి స్పష్టం చేశారు. అవసరమైతే సంబంధిత అధికారులపై పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు చేసి చట్టపరంగా చివరి వరకు పోరాడతామని తేల్చిచెప్పారు. "చట్టాన్ని అతిక్రమించినవారు ఎవరైనా సరే జైలు గడప తొక్కాల్సిందే" అంటూ హెచ్చరించారు.గ్రామసభలు కేవలం ఫైల్స్ నింపేందుకు కాకుండా, నిజమైన ప్రజల సమావేశాలుగా జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామస్తుల అభిప్రాయాలు, సూచనలు పక్కనపెట్టి తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు. ప్రజల డబ్బు ప్రజల కోసమే అధికారుల జేబుల్లోకి వెళ్లడానికి కాదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సమావేశంలో తీవ్ర చర్చకు దారితీశాయి.గ్రామంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు విడుదల చేస్తే, వాటి ఫలితాలు గ్రామంలో కనిపించడం లేదని గ్రామస్తులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కేవలం రికార్డులకే పరిమితమై, గ్రామంలో మాత్రం పరిస్థితి మారడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయకపోతే, గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి అక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్థాయి వరకు మాత్రమే కాదు, అవసరమైతే రాష్ట్రస్థాయి దాకా తీసుకెళ్లేందుకు టాటి నగర్ గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని రత్నం తిరుపతి స్పష్టం చేశారు. ప్రజా ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని, గ్రామాభివృద్ధి కోసం




పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.టాటి నగర్ గ్రామపంచాయతీలో పారదర్శక పాలన, న్యాయమైన అభివృద్ధి జరిగే వరకు తమ పోరాటం ఆగదని రత్నం తిరుపతి తేల్చిచెప్పారు. ప్రజల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అవసరమైతే రోడ్డెక్కి ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధమని ఆయన ఘాటుగా ప్రకటించారు.

## నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం.. కీలక విషయాలు వెల్లడించిన శిఖా గోయెల్



హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయన్న ప్రచారంపై ఆ సంస్థ డైరెక్టర్ శిఖా గోయెల్ స్పందించారు. ఖీూ ఖీఱతీవ ూaషషఱుaవత్ । హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయన్న ప్రచారంపై ఆ సంస్థ డైరెక్టర్ శిఖా గోయెల్ స్పందించారు. ఫైర్ యాక్సిడెంట్లో రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయినట్లుగా దుష్ప్రచారం జరుగుతోందని.. ఆయా కేసులకు సంబంధించిన సామగ్రిని గతంలోనే కోర్టుకు అప్పగించామని తెలిపారు. 2015 నాటి ఏసీబీ కేసు విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.శనివారం ఉదయం 10.08 గంటలకు అగ్నిప్రమాదం జరిగిందని.. ఫైర్ సిబ్బంది 1.30 గంటలకు మంటలు ఆర్పివేశారని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్, ట్రైనింగ్హాలుతో పాటు లైబ్రరీ, హెచ్ఆర్డీ రూమ్కు మంటలు వ్యాపించాయని పేర్కొన్నారు. ఎఫ్ఎస్ఎల్లో అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని శిఖా గోయెల్ తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై వారు దర్యాప్తు చేపట్టారని పేర్కొన్నారు. జరిగిన నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని.. దీనిపై స్పష్టత వచ్చాక వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని శిఖా గోయెల్ తెలిపారు. రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయినట్లు దుష్ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. ఆయా కేసులకు సంబంధించిన సామగ్రిని గతంలోనే కోర్టుకు అప్పగించామని చెప్పారు. 2015 నాటి ఏసీబీ కేసు విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పంజాగుట్ట పీఎస్లో నమోదైన కేసులోనూ ఆధారాలు కోర్టుకు సమర్పించామని.. 2024 వరకు సేకరించిన 16 ఆధారాల్లో 7 మినహా మిగతావన్నీ న్యాయస్థానానికి ఇచ్చేశామన్నారు. అన్ని ఆధారాలు, పరికరాలను ఎఫ్ఎస్ఎల్ సురక్షితంగా ఉంచుతుందని తెలిపారు. ఏదైనా జరిగితే మా టీమ్ సమాచారాన్ని పునరుద్ధరిస్తుందని వివరించారు.c

## బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి



గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ ఆంజనేయ గౌడ్ కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా : గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనుభారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ ఆంజనేయ గౌడ్ కోరారు.గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పార్టీ



ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడుతో కలసి 4,5వ వార్డుల్లో అభ్యర్థులు చిన్న సంటెన్న, శారద సురేష్కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 11 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అమృత వర్మ జోరు ప్రచారం..





దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11 వార్డ్ కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అమృత వర్మ, ఆదివారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అర్జున్ చారి, బుచ్చన్న,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. ఎమ్మెల్యే సతీమణి కవిత..



దేవరకద్రదేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత కోరారు. ఆదివారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 5వార్డు 6 వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆమె అన్నారు. అభివృద్ధి జరగాలంటే ప్రజలు ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ప్రతిపక్షాలకు ఓటు వేస్తే అభివృద్ధి జరగదని ఆమె అన్నారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జారే....

అశ్వరావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంనారంవారిగూడెం కాలనీ నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా యలమర్తి రమాదేవి ఔ/ూ కోటేశ్వరరావు రేకుల షెడ్డు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోవడంతో నిరాశరులైన బాధితులను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ త్వరలోనే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



దేవరకద్ర ఫిబ్రవరి 8 దేవరకద్ర మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ విలేకరిగా పనిచేస్తున్న షఫీ కూతురి వివాహము ఆదివారము జిల్లా కేంద్రంలో హైటెక్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూద రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతుల జీవన దంపత్యము నిండు నూరేళ్ల పాటు కొనసాగాలని ఆయన కోరారు. ఈ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ వివాహ వేడుకల్లో దేవరకద్ర మండల పాత్రికేయ మిత్రులందరూ కూడా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..



దేవరకద్ర ఫిబ్రవరి 8 : దేవరకద్ర మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ విలేకరిగా పనిచేస్తున్న షఫీ కూతురి వివాహము ఆదివారము జిల్లా కేంద్రంలో హైటెక్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతుల జీవన దంపత్యము నిండు నూరేళ్ల పాటు కొనసాగాలని ఆయన కోరారు. ఈ వివాహ వేడుకల్లో బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆరెస్ అభ్యర్థులను గెలిపించండి...

### గడప గడపకు ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు...



అశ్వరావుపేట ఆర్సి / ఫిబ్రవరి08అశ్వారావుపేట మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆరెస్ పార్టీ 3వ,15వ, వార్డు అభ్యర్థిల విజయార్థశీ కొరకుఅశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 3వ వార్డ్ అభ్యర్థి యూఎస్ ప్రకాష్ రావు, 19వ వార్డ్ అభ్యర్థి నార్లపాటి శ్రీనివాసరావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని. అభివృద్ధి కేవలం బిఆరెస్ తోనే సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్టం స్వామి దొర , అంకిత మల్లికార్జున రావు , జూపల్లి రమణ రావు , జూపల్లి పద్మజ నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.



# అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



కరీంనగర్ జిల్లా ఫిబ్రవరి 8 న్యూస్ ప్రతినిధి: శంకరపట్నం మండలం వంకాయ గూడెం అయ్యప్ప స్వామి దేవాదాయ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్త నూతన పాలకవర్గాన్ని





ఎన్నికలు చేపట్టారు. చైర్మన్గా నార్ల శ్రీనివాస్, తణుకు గౌతమ్ , తనుకు హరికృష్ణ గౌరవాధ్యక్షునిగా వెన్నం మల్లేష్, అధ్యక్షుడిగా తణుకు ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా చింతం సత్యనారాయణ,మర్యాల శ్రీనివాస్,మర్యాల చంద్రగుప్త, కోశాధికారిగా గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బొంగుని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కన్నం భద్రయ్య, గొట్టేముక్కుల సుధాకర్, నర్సింగోజు సురేష్, మంతెన శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా గుర్రం రాజు, జడల రాజు, మీడియా కార్యదర్శిగా బుర్ర సత్యనారాయణ, మాతంగి శ్రీనివాస్ సలహాదారులుగా గుర్రం రేణుక, బుర్ర చంద్రయ్య, బంగిమఠం నాగయ్య,ఖమ్మం విజయరావు కొండపాక ప్రసాద్ లతోపాటు 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు పేరు పేర్కొన్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న 5వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి టీ.జానకి రాములు

### ఐదో వార్డులో కారు గుర్తు ప్రచార జోరు



ఆత్మకూరు మండల ప్రతినిధి/ఫిబ్రవరి 08)తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీ 5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జానకి రాములు సీరియల్ నెంబర్ 1.కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇందిరానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్, గాంధీనగర్, సోమసాగర్, భార్గవి నగర్లో ముమ్మర ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాట్లాడుతూ ఒక యువకుడిగా ప్రజల కష్టసుఖాలు తెలిసిన యువ నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డ్ ఇన్చార్జులు మాట్లాడుతూ రెండున్నర ఏండ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి మూలన పడిందన్నారు. మళ్లీ మన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే కెసిఆర్ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జీలు వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మలబాల్ పరోటా కంపెనీ భాగోతం.!

### మార్కెట్లోకి విడుదలయ్యాక ప్యాకింగ్ ఎలా?




కరీంనగర్ జిల్లా ఫిబ్రవరి 8 ప్రతినిధి:కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామంలో ఓ కిరాణా షాప్ లో మాలబార్ పరోట కంపెనీ యజమాని వినియోగదారులను నిలువున మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎలబోతారం గ్రామానికి చెందిన ఓ కిరాణా దుకాణంలో ఫిబ్రవరి 6న జాతీయ మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మాసం సుధాకర్ 'మలబాల్ పరోటా' ప్యాకెట్‌ను కొనుగోలు చేశారు.అయితే, ఆ ప్యాకెట్‌పై ఫిబ్రవరి 7ను ఆ ప్రోడక్ట్ తయారీ తేదీగా (మ్యానుఫ్యాక్చరింగ్ డేట్) ముద్రించి ఉండటాన్ని గమనించిన ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కొనుగోలు చేసింది మాత్రం 6వ తేదీన. అటువంటి అప్పుడు కొనుగోలు చేసిన మరుసటి రోజును తయారీ తేదీగా ముద్రించడం వినియోగదారులను మోసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మార్కెట్లోకి విడుదలయ్యాక ప్యాకింగ్ ఎలా సాధ్యమని? ఆయన ప్రశ్నించారు. మరి మార్కెట్లోకి విడుదల తేదీ ప్యాకింగ్ తేదీ మధ్యలో ఇటువంటి తేడాలు జరగడం వెనక మతలాబు ఏమిటి? ఇందులో ఏమైనా తేడాలు జరుగుతున్నాయా? ఇలాంటి ఘటనలు జరిగితే ప్రజారోగ్యానికి, వినియోగదారుల హక్కులకు తీవ్రమైన నష్టంజరిగే అవకాశం ఉందని, ఇలాంటివి జరిగితే వినియోగదారుల తరఫున సంబంధిత కంపెనీ పై ఎటువంటి పోరాటాలకైనా సిద్ధమని ఈ సందర్భంగా సుధాకర్ హెచ్చరించారు. నకిలీ తేదీలు, తప్పుడు లేబులింగ్ ద్వారా ప్రజలను మోసం చేయడాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. తప్పుడు ప్యాకింగ్ తప్పుడు లేబుల్ లతో ఇటువంటి ప్రోడక్టను ఉత్పత్తి చేస్తున్న మలబార్ పరోట కంపెనీపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలతో పాట క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసినారు.




# శాంతిభద్రతల కోసం పోలీస్ ల కవత్..



దేవరకద్ర ఫిబ్రవరి 8మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం సాయంత్రం శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కవత్ నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు రాజకీయ నాయకులు పూర్తిగా సహకరించాలని అందుకోసం గ్రామంలో పురవీధుల గుండా పోలీస్ లు కమత్ నిర్వహించడం జరిగిందని డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కవతులు సిఐ రామకృష్ణ, ఎస్సై నాగన్న, తీసుకుంటా ఎస్సై తదితర ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు.

# యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 08సామాజికంగా చైతన్య వంతులైన యాదవ యువత అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అశ్వాపురం ఇంచార్జ్ యం డి ఒ ముత్యాల రావు ఆకాక్షించారు. ఆదివారం మల్లెల మడుగు రైతు వేదిక ప్రాంగణం లో జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలో ని యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ కు అయన ముఖ్య అతిధిగా వచ్చి మాట్లాడారు. క్యాలెండర్ ఎంతో అందంగా, సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిధులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లం ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏ టి డబ్యూ ఓ తుప్పతూరి వీరసోములు,సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై ద్రుష్టి పెట్టాలని, ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జర్నలిస్ట్ వెలమ రాజేందర్ మాట్లాడుతూ యాదవ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి యాదవులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అప్పటికే అభివృద్ధి చెందిన యాదవులు అభివృద్ధి చెండాల్సిన యాదవులకు చేయూత నందించాలని కోరారు.. క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా ఒక్కటైనా యాదవ యువత ఈ ప్రాంత యాదవ అభివృద్ధి కొరకు చేసే కార్యక్రమాలకు ఒక ప్రణాళిక రూపాకాల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో యాదవులు, దేవరపు శ్రీనివాస్, తూము చిన్న వీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న,దారపు శ్రీనివాస్, మంగి విజయ్ తదితర యాదవులు పాల్గొన్నారు.

# పొద్దుటూరు గ్రామ ప్రజలకు ఉచిత ఆటో సర్వీస్

### గ్రామ ప్రజల సేవలో దూసుకుపోతున్న సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా

### అభినందించిన బొల్లారం వెంకట్ రెడ్డి, కె శ్రీనివాస్, ఏనుగు నర్సింహా రెడ్డి

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు



చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి : ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు గ్రామం నుంచి గేటు వరకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఆటో సేవల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రస్తుత గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి ఈ అంశాన్ని తన భర్త, ప్రొద్దుటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండ నర్సింహా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండ నర్సింహా సహోదరుడు బండ బాలయ్య రిబ్బన్ కటింగ్ చేయగా గ్రామ పెద్దలు కొబ్బరికాయలు కొట్టి ఆధ్యాత్మిక అభినందనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, ప్రొద్దుటూరు నుంచి మొదటి ట్రిప్ ప్రారంభమైంది, ఇందులో శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆటోను నడిపిస్తూ, ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్‌లు ఏనుగు నరసింహారెడ్డి, కే శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కవేలి జంగారెడ్డి, ఇతర ప్రముఖులను ఆటోలో కూర్చోబెట్టుకొని మొదటి ట్రిప్పు పూర్తి చేసి నిర్వాహకులను అభినందించారు. గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ బండ ముత్తమ్మ, బండ మల్లయ్య గార్ల జ్ఞాపకార్థం వారి పవిత్ర స్మృతికి అంకితంగా ఈ ఉచిత ఆటో సేవలను ప్రారంభించిన బండ నర్సింహా, గ్రామం నుంచి ప్రొద్దుటూరు గేటు వరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉచిత ఆటో సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని, భవిష్యత్తులో కూడా గ్రామానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రొద్దుటూరు గ్రామ ప్రజలకు అందిస్తున్న ఉచిత ఆటో సర్వీస్ సేవలపై శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్‌లు ఏనుగు నరసింహారెడ్డి మరియు కె శ్రీనివాస్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బండ లక్ష్మీ నరసింహా ప్రజల కోసం చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి ప్రజాసేవ భవిష్యత్తులో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సేవ ద్వారా గ్రామస్తులు సౌకర్యవంతంగా ప్రయాణించగలిగే అవకాశం పొందుతుండటం, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు అనారోగ్యంతో బాధపడే ప్రజలకు సహాయం కలిగడం వంటి ఫలితాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్‌లు ఏనుగు నరసింహారెడ్డి, కె శ్రీనివాస్, ప్రొద్దుటూరు గ్రామ డిప్యూటీ సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, పిఏసిఎస్ శంకర్‌పల్లి బోర్డు మాజీ డైరెక్టర్ బొల్లారం మోహన్ రెడ్డి, 2వ వార్డు మెంబర్ ఏనుగు నరేందర్ రెడ్డి, 4వ వార్డు మెంబర్ ఉమ్మెంతల శ్వేత వినోద్ కుమార్, 5వ వార్డు మెంబర్ కోటె ప్రశాంత్, 6వ వార్డు మెంబర్ ఎనికే పల్లి మాధవ్, 7వ వార్డు మెంబర్ బేగరి సింహం రాజు, 8వ వార్డు మెంబర్ బూడుదల సునీత శ్రీనివాస్, 9వ వార్డు మెంబర్ కొలన్ రమాదేవి, 10వ వార్డు మెంబర్ కవేలి తిరుపతి రెడ్డి, పెద్దలు మాజీ కోఆప్షన్ సభ్యులు కవేలి జంగారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, బండ బాలయ్య, మాజీ వార్డు సభ్యులు నాని రత్నం, దర్ని కృష్ణ, పులకండ్ల గోపాల్ రెడ్డి, కవేలి యాదిరెడ్డి, ఏనుగు చెన్నారెడ్డి, ఏనుగు గోవర్ధన్ రెడ్డి, క్రాంతి యూత్ ప్రెసిడెంట్ బి. నవీన్ కుమార్, బేగరి గోపాల్, మందు మూల యాదయ్య, ఎం. విజయ్ కుమార్, నాని మల్లేష్, మందు మూల శ్రీనివాస్, నక్క వెంకటేష్, గ్రామ యువత మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో హాస్పిటల్స్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధిఫిబ్రవరి కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేట్ వైద్య సంస్థలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (ఐవీ&ఎూ) తనిఖీలు నిర్వహించారు. గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, సిను జుచీ హాస్పిటల్ తో పాటు చి. రమేష్ నియోమీ క్లినిక్‌లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు క్రింది సూచనలు ఇవ్వబడినవి:ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలి.సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలి. ×ణూా ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు చేయాలి.విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ప్రదర్శించాలి. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలి.అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలిూవీూ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీలో: ంఅధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు.ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్‌లు జారీ చేస్తున్నట్లు గమనించారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు.పై కారణాల వల్ల రెండుూవీూలకు నోటీసులు జారీ చేయబడినవి. 6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించబడింది. లేకపోతే తగిన చర్యలు తీసుకోబడతాయి.ఈకార్యక్రమంలో డాక్టర్ భద్రు వీూఎజూ మరియు మోహన్ ఖూమీూ పాల్గొన్నారు.



# పది తర్వాత 'పక్కా' ప్లాన్ మల్టీమీడియా, ఏటీసీలతో ఉజ్వల భవిష్యత్తు!

### గమ్యం దిశగా నవతరం పయనం!




, ఫిబ్రవరి 08 (ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )పదో తరగతి తర్వత ఏమి చేయాలి? మరి కొన్ని రోజుల వ్యవదిలో పరిక్షలు వ్రాయా బోయే అందరి విద్యార్థిని ,విధ్యార్థుల మదిలో మెదిలే రేపటి భవిష్యత్ పైఆశలు చిగురించేలా .. ప్రతి విద్యార్థి ముందు ఉన్న అతిపెద్ద ప్రశ్న 'కు సమాదానమే నేటి కథనం. అందరూ నడిచే బాటలో కాకుండా, వినూత్నంగా ఆలోచించి, తక్కువ కాలంలోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే విధ్యార్దులుకు నేడు రెండు అద్భుతమైన మార్గాలు కనిపిస్తున్నాయి. ఒకటి సృజనాత్మకతకు రెక్కలు తొడిగే 'మల్టీమీడియా', రెండు సాంకేతిక నైపుణ్యంతో ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చే 'అడ్వాన్స్డ్ టెక్నికల్ కోర్సులు .ద




### వీటిపై ప్రత్యేక కెరీర్ గైడెన్స్ కథనం మీ కోసం..

1. మల్టీమీడియా: క్రియేటివిటీకి కాసుల వర్షం!మీకు బొమ్మలు గీయడం, ఫోటోగ్రఫీ, లేదా సినిమాల్లోని గ్రాఫిక్స్ అంటే ఇష్టమా? అయితే మల్టీమీడియా మీ కోసమే. కోర్సులు: గ్రాఫిక్ డిజైన్, 2ఐ/3ఐ యానిమేషన్, ఎఖీఞ (విజువల్ ఎఫెక్ట్స్), వీడియో ఎడిటింగ్. ప్రయోజనం?: ప్రస్తుతం ప్రతి వ్యాపారానికి సోషల్ మీడియా ప్రచారం, వీడియోలు అవసరం. దీనివల్ల ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సంపాదన: కోర్సు పూర్తి చేసిన వెంటనే నెలకు ₹25,000 నుండి ₹50,000 వరకు సంపాదించవచ్చు. ఫ్రీలాన్సింగ్ ద్వారా ఇంటి నుండే అంతర్జాతీయ ప్రాజెక్టులు చేసే వీలుంది.2. అడ్వాన్స్డ్ టెక్నికల్ కోర్సులు (ూుజ): త్వరగా సెటిల్ అయ్యే తారకమంత్రం!ఐటీఐ కి అధునాతన రూపమే ఈ ఏటీసీ కోర్సులు. పరిశ్రమలకు తక్షణమే అవసరమయ్యే టెక్నీషియన్లను ఇవి తయారు చేస్తాయి. కోర్సులు: జచీజ ఆపరేటింగ్, రోబోటిక్స్ & మెకాట్రానిక్స్, సోలార్ టెక్నాలజీ, అడ్వాన్స్డ్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్. ప్రయోజనం: ఈ కోర్సులు చేసిన వారికి రైల్వేలు, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు కియా, టాటా వంటి దిగ్గజ ప్రైవేట్ కంపెనీల్లో తక్షణమే 'అప్రెంటిస్‌షిప్' మరియు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. లి ఆర్థిక తోడ్పాటు: శిక్షణ పొందుతున్నప్పుడే ప్రభుత్వం లేదా కంపెనీల నుండి నెలకు రూ. 8,000 నుండి 12,000 వరకు స్టైపెండ్ లభిస్తుంది.ముగింపు: మీ ఆసక్తే మీ విజయ రహస్యం!చదువు అనేది కేవలం మార్కుల పట్టిక కాదు.. అది మన జీవితానికి ఇచ్చే భరోసా. మల్టీమీడియా ద్వారా మీ సృజనాత్మకతను, ఏటీసీ కోర్సుల ద్వారా మీ సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకుంటే, 20 ఏళ్ల వయసు వచ్చేసరికి మీరు ఒక విజయవంతమైన వ్యక్తిగా నిలబడతారు. లోకం ఏం చెబుతుందని కాకుండా, మీ మనసు ఏం కోరుకుంటుందో వినండి. సరైన మార్గంలో వేసే ప్రతి అడుగు మిమ్మల్ని విజేతగా నిలబెడుతుంది."డిగ్రీలు కేవలం గోడలకు అలంకారం.. నైపుణ్యం మాత్రమే జీవితానికి ఆధారం!" "కలలు కనడం ముఖ్యం.. కానీ ఆ కలలకు రెక్కలు ఇచ్చే నైపుణ్యాన్ని సంపాదించడం అంతకంటే ముఖ్యం!" మీ జీవన్ ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ , వాజేడు.

## విద్యాంజలిలో అందరూ భాగస్వాములు కావాలి: ఎంఈవో




కంభం ఫిబ్రవరి 08: మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణం బడి ఈడు పిల్లల కోసం అమలు చేస్తున్న విద్యాంజలి పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.ా మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో అబ్దుల్ సత్తార్,కోర్స్ డైరెక్టర్ టి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో సమాజం, వాలంటీర్లు నేరుగా అనుసంధానం చేయడమే విద్యాంజలి ప్రధాన ఉద్దేశమని, స్వచ్ఛంద కార్యకర్తలు, దాతల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గని.వెంకటేశ్వర్లు, ఆర్పీ మరియదాస్, లార్డ్స్ ఎన్జీఓ చైర్మన్ చిట్లూరి.ఏలీయా, సిఆర్పీలు పాల్గొన్నారు.

## రావిపాడులో టమాటా పంటల పరిశీలన



కంభం ఫిబ్రవరి 08: మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలంలోని రావిపాడులో కనకాంబరం, టమాటా పంటలను ఉద్యాన శాఖ అధికారి శ్వేత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె టమాటాలో లీఫ్ మైనర్ ఎక్కువగా ఉందని నివారణకు యమమేక్టిన్ బెంజోయట్ లీటరు నీటిలో 1 గ్రాము కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే కనకాంబరం పంటలో ఆకుమచ్చ కనిపిస్తుందని నివారణకు మాంకోజెబ్ 75డబ్లు.పి లీటరు నీటికి 3 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు.

## అక్షర ఆంధ్ర కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో



కంభం ఫిబ్రవరి 08: మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో ఉన్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కంభం ఎంపీడీఓ వీరభద్రాచారి సందర్శించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. అక్షరాస్యత కార్యక్రమాల అమలు విధానం, హాజరు వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో మౌలిక వసతులు, బోధన సామగ్రిని పరిశీలించి, కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేట ఫిబ్రవరి 08 : రిపోర్టర్ షేక్ ( సలీమ్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో భాగంగా పదో వార్డు అభ్యర్థి మాజీ ఎంపీటీసీ సభ్యులు మిండా హరిబాబు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ద్వారా వీధి వీధిలకు సిమెంటు రోడ్డులు వేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు అర్హులైన పేదలకు విష్పక్షపాతంగా అందిస్తాను అని హామీ ఇచ్చారు. వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛన్లు ప్రభుత్వం ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదముతో గత పది సంవత్సరాలుగా ఉపసర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులుగా పనిచేసి ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు అన్నిటిని నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అందించాను. ఈ 10వ వార్డు కౌన్సిల్ ద్వారా ప్రజలకు ఇంకా దగ్గరగా ఉంటూ వారికి సహాయం చేయాలి అనే ఆలోచనతో మీ ముందుకే వస్తున్న ఆశీర్వదించండి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పనులను మీకే అంకితం చేస్తూ మీలో ఒకడిగా ఉంటూ మీకోసమే పనిచేస్తానంటూ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా ఇంటింటా ప్రచారం కొనసాగించారు మరియు వార్డ్ సభ్యుడు మిండ హరిబాబు మరియు అవార్డు సభ్యులు పాల్గొని ఇంటింట ప్రచారం కొనసాగించారు

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి విస్తృత ప్రచారం



గుర్రంపోడు, ఫిబ్రవరి నల్లగొండ: నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ వేడి రాజుకుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ యంత్రాంగం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆదివారం పట్టణంలోని వివిధ డివిజన్లలో బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి గారు విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్తూ, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. పట్టణ అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈప్రచారకార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి గారితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గారు, మునుకుంట్ల రాజేష్ రెడ్డి గారు, మరియు వేముల యాదయ్య గారు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. రాబోయే ఎన్నికల్లో నల్లగొండ కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## 27ఏళ్ల స్నేహబంధం స్నేహానికి గుర్తుగా క్యాలెండర్ ఆవిష్కరణ

### 1993-98 చంద్రుపట్ల స్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వకలయక



కల్లూరు ఫిబ్రవరి 08: మండల పరిధిలోని చంద్రుపట్ల జెడ్ పి ఎస్ ఎస్ (1993-98) నందు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 27 సంవత్సరాల తర్వాత ఆప్యాయత, అనురాగాలతో తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సుమారు 60 మంది విద్యార్థులు చంద్రుపట్ల మామిడితోటలో ఆహ్లాదకర వాతావరణంలో 27 సంవత్సరాల తర్వాత చిన్ననాటి అల్లరి పనులను, చిలిపిచేష్టలను గుర్తు చేసుకుంటూ చిరునవ్వులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.తమ స్నేహితులు ఏ స్థితిలో ఉన్నారో,వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులుగా, రైతులుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జ్ఞాపకాలను పంచుకున్నారు. గత కొద్దిరోజులుగా తమ మిత్రులందరి ఫోటోలు సేకరించి 2026 క్యాలెండర్ ని స్నేహానికి గుర్తుగా ఆవిష్కరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి సతీష్, జానపాటి రోజ్ వేణు, దేగల నాగేశ్వరరావు, చప్పిడి నారాయణరావు, నరసింహారావు, పైళ్ళ నాగేశ్వరరావు, లింగనబోయిన పుల్లారావు, రామదాసు, కిషోర్, కోటేశ్వరరావు, ఆంజనేయులు, ప్రభాకర్, గోపాలరావు, అర్జున్ రావు, గంధం రామారావు, నర్సిరెడ్డి, పరిగడుపు శ్రీనివాసరావు, సందీప్, నరసింహారావు, జివి రామారావు, వెంకటాచారి, మాధవరావు, కిషోర్, సిలార్, సాహెబ్, దేవదానం, శ్రీనివాసరావు, పుల్లారావు, కృష్ణయ్య, నాగమణి, సుమలత, భూలక్ష్మి, శిరోమణి, శిరీష, గోవర్ధన, అమరావతి, తిరుమలేశ్వర, సుజాత, సునీత, లక్ష్మి, కృష్ణకుమారి, వీరయ్య, శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఈదమ్మా తల్లి కరుణ కటాక్షాలు ఉమ్మడి పద్మారం గ్రామం ప్రజలపై ఉండాలి.

### శ్రీ ఈదమ్మ తల్లి విగ్రహానికి వెండి తొడుగులు సమర్పించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సాయిబు గారి దేవమ్మ బుచ్చయ్య గౌడ్.





జిల్లేడు చౌదరి గూడెం, (లోకల్ గైడ్): భక్తుల కోరికలు తీర్చే మహిమగల్ల శ్రీ ఈదమ్మా గ్రామదేవత కరుణ కటాక్షాలు పద్మారం, ఎలుకగూడెం, లక్ష్మీదేవి పల్లి బోయగూడా రంజాతాండా ప్రజలపై ఉండాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబుగారి దేవమ్మ బుచ్చన్న (పంతులు) దంపతులు కోరారు. ఆదివారం తన చిరకాల వాంఛ మొక్కులో భాగంగా అమ్మవారి విగ్రహానికి వెండి తొడుగులు అలంకరించి ముక్కులు తీర్చుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తన షష్టిపూర్తి కూడా ఇదే రోజు కావడంతో తనకు కలిసి వచ్చిన శుభదినంగా ఆయన భావించారు. అమ్మవారి సన్నిధిలో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు, మూడు గ్రామాల ప్రజల సమక్షంలో తన షష్టిపూర్తిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నాలుగు గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు ఈ అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అదే విధంగా ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిల్కమర్రి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ చెనిగారి లక్ష్మీ సుధా నరసింహులు, ఉపసర్పంచ్ కృష్ణయ్య, మూడు గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ అశోక్, జి బావయ్య, నవీన్ గౌడ్, దామోదర్ గౌడ్ ఇతర ప్రముఖులు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజల నిర్ణయంతోనే.. పోటీ 12వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి షేక్ ఈసూబ్



కల్లూరు ఫిబ్రవరి 8(ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ హోరాహోరీగా ఉన్నప్పటికీ 12వ వార్డు మాత్రం ఆసక్తికరంగా మారింది.6గురు కౌన్సిలర్ అభ్యర్థులుగా బరిలో ఉండగా స్వతంత్ర అభ్యర్థులే ముగ్గురు ఉండడం విశేషం. అందులో షేక్ ఈసూబ్ ఒకరు.ఆదివారం ప్రచారంలో భాగంగా ఈసూబ్ ని కలిసిన మీడియాతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మనసులోని ఆలోచనలను పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం గత ఎనిమిదేళ్లుగా పనిచేశానని అన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో పసుమర్తి చంద్రావు ప్యానల్ లో ఏడో వార్డు (ప్రస్తుతం మున్సిపాలిటీలో 12వ కౌన్సిలర్ వార్డు)లో పోటీ చేసి కేవలం స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైనప్పటికీ పార్టీ కోసం పని చేశానని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవ చేయడంతో ప్రస్తుతం వారు మద్దతుతోనే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో తనకు సొంత ఆటో ఉండటంతో ప్రజలకు సేవలందించినట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం విజయవాడ లాంటి పట్టణాలకు కూడా తీసుకువెళ్లి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. తనకు అవకాశం కల్పిస్తే ఎన్ని ఇబ్బందులు కలిగిన ప్రజలకు సేవ చేయటంలో ముందుంటానని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ,నీటి వ్యవస్థ, సిసి రోడ్ల నిర్మాణంతో పారిశుధ్యమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ 12వ వార్డును ఆరోగ్యమంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

## 70 ఏళ్ల నిరీక్షణకు తెర లింగవరంగొడుగు మామిడి మధ్య తారు రోడ్డు పనులు ప్రారంభం



అల్లూరి జిల్లా, జి. కె. వీధిప్రతినిధి ఫిబ్రవరి 8:దశాబ్దాలుగా సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన గ్రామాలకు ఎట్టకేలకు శుభవార్త లభించింది. లింగవరం నుండి గొడుగుమామిడి గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డు (బీట్ రోడ్డు) పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను సర్పంచ్ కె. రామకృష్ణ స్వయంగా పర్యవేక్షించారు.గత 70 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు రహదారి లేమితో అనేక అవస్థలు పడినప్పటికీ, గత పాలకులు, నాయకులు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సర్పంచ్ కె. రామకృష్ణ అధికారులను, ప్రజాప్రతినిధులను నిరంతరం సంప్రదించి అవసరమైన నిధులు సాధించి రోడ్డు పనులను సాకారం చేయడం స్థానికంగా విశేష ప్రశంసలు పొందుతోంది.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గొడుగుమామిడి గ్రామంతో పాటు పిప్పలదొడ్డి, లంకవీధి, నల్లబెల్లి గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. అత్యవసర వైద్య సేవలు, విద్యార్థుల పాఠశాల ప్రయాణం, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు వంటి అంశాల్లో ఇకపై ఇబ్బందులు ఉండవని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, “దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను కళ్లారా చూశాను. వాటికి పరిష్కారం చూపడమే నా లక్ష్యం. అహర్నిశలు శ్రమించి ఈ రోడ్డు పనులు ప్రారంభించగలగడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయతీ అధ్యక్షులు సాగిన సతీష్, పీష కార్యదర్శి సిదేరి కర్రయ్య, చిట్టిబాబు, రాజేష్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే అధికారుల బృందానికి చెందిన బాలరాజు, సత్యనారాయణ, యువరాజ్ తదితరులు పనుల నాణ్యతను పరిశీలించారు.తమ కల నెరవేరుతున్న సందర్భంగా గ్రామస్తులందరూ సర్పంచ్ కె. రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వం అండతో.. అభివృద్ధి 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుధారాణి



కల్లూరు ఫిబ్రవరి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖాన్ ఖన్ పేట 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దాసరి సుధారాణి ప్రభుత్వం అండతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా దాసరి సుధారాణి మీడియాతో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలో విద్య, వైద్యానికి అండగా ఉంటానని అన్నారు. సిసి రోడ్లు,మెడికల్ క్యాంపులు,మంచినీటి సమస్య పరిష్కరిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు,500 లకే గ్యాస్, గృహలక్ష్మి 200 యూనిట్లు కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, సన్నవడ్లకు బోనస్, రేషన్ షాప్ లో సన్నబియ్యం వంటి అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని అన్నారు. ప్రజలు 3వ వార్డ్ కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే మట్టా దంపతుల సహకారంతో మంత్రి పొంగులేటి, తుమ్మల అండదండలతో మా వార్డుని అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని గుర్తించి మాకు బీఫామ్ ఇచ్చి అభ్యర్థిగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను దాసరి సుధారాణి అభ్యర్థించారు.

## జిల్లా మారిన సచివాలయం బోర్డు పై ప్రకాశం జిల్లా పేరు మారలేదు




అర్థవీడు ఫిబ్రవరి 8మార్కాపురం జిల్లా :గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జి మండలం లోని రంగాపురం గ్రామ సచివాలయం పై ప్రకాశం జిల్లా గానే ఉంది కానీ మండల అధికారులు కానీ సచివాలయ అధికారులకు, కానీ స్థానిక సర్పంచి కి కూడా సచివాలయం బోర్డుపై ఉన్న ప్రకాశం జిల్లాను మార్కాపురం జిల్లాగా మార్చాలని ఆలోచన ధోరణి కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు అర్థవీడు మండల అధికారులు జిల్లా యంత్రాంగం ఆలోచన చేయాల్సి ఉంది,అయితే జిల్లా మారి 2 నెలలు పూర్తవుతున్న కూడా సచివాలయ అధికారులు స్థానిక సర్పంచ్ కి మార్కాపురం జిల్లా అయిందని తెలియదా? తెలియకుండానే ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నారా ఏ జిల్లా లో పనిచేస్తున్నారు ఇప్పటికైనా పై అధికారులు దృష్టి సారించి ప్రకాశం జిల్లాగా ఉన్న బోర్డును మార్కాపురం జిల్లాగా మార్చాలని, స్థానిక ప్రజలు కోరుచున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక -40 ఏళ్ల ఆ కలయిక అపూర్వం



కిర్లంపూడి ఫిబ్రవరి 8:కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో 10 తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తృతీయ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు మిత్రులందరూ పాఠశాలకు చేరుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దశాబ్దాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, స్నేహం కోసం చదువుకున్న పాఠశాలకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని, 40 ఏళ్ల తర్వాత తమ చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తోటి స్నేహితులకు పేరు పేరు నా పలువురు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హౌసి, లెమన్ స్పూన్ బకెట్ బాల్ వంటి ఆటలు ఆడి చాలా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సేనాపతి కన్నబాబు,గొడే శేఖర్, ఎల్ ఐ సి బుజ్జి,గొడే బుజ్జి,గొంప రామకృష్ణ,గొంప లక్ష్మినారాయణ, పడమటి పండు,బళ్ళ చంద్రమోహన్, గంటా రామకృష్ణ, కిల్లంపల్లి గున్నబాబు,పువ్వల స్వామి,గుబ్బల రాఘవ,దొడ్డి పైడిరాజు,గుద్దాటి ఆనందరావు,ఉడతా అప్పారావు, బోణం ఉమాదేవి, శేషవేణి, నర్సామాంబ, శ్యామల,శుద్దపల్లి లలిత, వట్టూరి విజయలక్ష్మి అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలలో సందడి చేశారు.



## శ్రీనివాస కళాశాలలో ఘనంగా అండర్ 9 చదరంగం పోటీలు



చీపురుపల్లి ఫిబ్రవరి 8 పట్టణ శ్రీనివాస జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి అండర్ 9 చదరంగం పోటీలు శ్రీ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి చెస్ నందు విద్యార్థులకు ఆసక్తి కలిగేలా పోటీల నిర్వహణ ఉంటుందని, ప్రతి విద్యార్థి చదరంగం క్రీడను అలవాటు చేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి, ఆలోచన విధానం, స్థిరంగా కూర్చోవడం, ఓపిక ,సహనం వంటి అలవాట్లు ఏర్పడతాయని తెలియజేశారు. ఈ పోటీలలో బాలురు 25,బాలికలు 10 మంది పాల్గొన్నారని అన్నారు. వీరి నుండి ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు ఛాంపియన్షిప్ చీఫ్ ఆర్బిటార్ ఎడిఎన్ఎస్వి ప్రసాద్, టోర్నమెంట్ డైరెక్టర్ ఎపివిఎన్ఎస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. పాల్గొన్న వారందరికి మెడల్స్, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

## డా.మిరియాల కృష్ణారావుకు ఘన సన్మానం



చీపురుపల్లి ఫిబ్రవరి 8జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, అంబేద్కర్ వాది, సంఘ సేవకులు డాక్టర్ మిరియాల కృష్ణారావుకు ఘన సన్మానం జరిగింది. శనివారం చీపురుపల్లి మండల పరిషత్ సమావేశ భవనంలో అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల కమిషన్ సభ్యులు ఆర్. సీతారామ్ పాల్గొని డాక్టర్ మిరియాల కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.సీతారాం మాట్లాడుతూ సమాజ సేవలో, విద్యారంగంలో, అంబేద్కర్ సిద్ధాంతాల వ్యాప్తిలో డాక్టర్ మిరియాల కృష్ణారావు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. వీరి సేవలు సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. రామారావు, యం.పి.డి.ఓ, తహసీల్దార్, నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ మిరియాల కృష్ణారావు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499